RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 331, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 06 - మార్చి - 2026 , వెల రూ.5/-

## 20 పాఠశాలలపై బాంబుల వర్షం.. 170 మంది విద్యార్థులు, ఉపాధ్యాయుల మృతి

ఇరాన్‌లోని 20 పాఠశాలలపై వైమానిక దాడులు

దీనిని యుద్ధ నేరంగా పేర్కొన్న ఇరాన్ ప్రభుత్వం

దాడులను తీవ్రంగా ఖండించిన ఐక్యరాజ్యసమితి

ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరిక



మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఇరాన్‌లోని పలు పాఠశాలలే లక్ష్యంగా జరిగిన మిగతా 2లో

## భారత్‌కు రష్యా భరోసా: గల్ఫ్ సంక్షోభం వేళ ఇంధన సాయానికి సిద్ధం

గల్ఫ్ సంక్షోభం వేళ భారత్‌కు ఇంధన సాయం చేస్తామన్న రష్యా

యుద్ధం ముదిరితే అదనపు చమురు సరఫరాకు మాస్కో హామీ

దేశంలో 50 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయన్న కేంద్రం

అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడిచమురు ధరలతో ఆందోళన

పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపిన పెట్రోలియం శాఖ



పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న వేళ, భారత్‌కు దాని మిత్రదేశం రష్యా అండగా నిలిచింది. యుద్ధ పరిస్థితుల కారణంగా గల్ఫ్ దేశాల నుంచి ముడిచమురు సరఫరాలో ఆటంకాలు ఏర్పడితే, భారత్‌కు అవసరమైన మిగతా 2లో

## తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై
# శ్వేతపత్రం ప్రకటించాలి

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకారం..

రైతులకు మద్దతు ధర కోసం రూ. 60వేల కోట్లు చెల్లింపు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక పూర్తిస్థాయి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు.



రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక పూర్తిస్థాయి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. బహిరంగ లేఖ ద్వారా పేర్కొంటూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని మిగతా 2లో

## రాష్ట్రంలో 25 వేల మంది
# బోగస్ ఉద్యోగులు

రాష్ట్రంలో సుమారు 25 వేల మంది బోగస్ ఉద్యోగులు ఉన్నారని, వారంతా కనీసం ఆధార్ కార్డు కూడా లేకుండా ఏళ్లుగా జీతాలు తీసుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయం వెల్లడించారు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న 1.70 లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఈ నకిలీ ఉద్యోగులను గుర్తించినట్లు తెలిపారు.

ఇలాంటి బోగస్ ఉద్యోగులను సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై సమగ్ర ఆడిట్ చేయించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆయన తీవ్రంగా ఆదేశించారు.

కలెక్టర్లు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని అమలు చేయడంపై ఆయన దిశానిర్దేశం చేశారు

గ్రామ సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల భాగస్వామ్యంతో ఈ ప్రణాళికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఇందులో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఈ నెల 12న జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**నకిలీ ఉద్యోగులను సృష్టించిన ఏజెన్సీలపై ఆడిట్ చేసి కేసులు పెట్టాలని ఆదేశం**

**మార్చి 6 నుంచి 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం**

**ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కఠినంగా లేకుంటే కలెక్టర్లపై చర్యలు**

**ఇదేం పద్ధతి.. సమర్థవంతంగా పనిచేస్తేనే కలెక్టర్లుగా కొనసాగుతారు..**

మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని అమలు చేయడంపై ఆయన దిశానిర్దేశం చేశారు. గ్రామ సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల భాగస్వామ్యంతో ఈ ప్రణాళికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



రాష్ట్రంలో సుమారు 25 వేల మంది బోగస్ ఉద్యోగులు ఉన్నారని, వారంతా కనీసం ఆధార్ కార్డు కూడా లేకుండా ఏళ్లుగా జీతాలు తీసుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న 1.70 లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఈ నకిలీ ఉద్యోగులను గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి బోగస్ ఉద్యోగులను సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న మిగతా 2లో

## పేద ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు : ఎమ్మెల్యే



- పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని, పేదల ఇళ్లను లాక్కోవడం, కూల్చివేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాటిగా మార్చుకుందని మాధవరం కృష్ణారావు ఆరోపించారు.
- అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్ నగర్‌లో ఆయన పర్యటించారు.
- పర్వత్ నగర్ సర్వే నంబర్ 1007లో ఎంతో కాలం క్రితం ప్రభుత్వ అనుమతులతో నిర్మించుకున్న ఇళ్లకు కొంతమంది కోర్టు ఉత్తర్వుల పేరుతో నోటీసులు జారీ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు.

పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని, పేదల ఇళ్లను లాక్కోవడం, కూల్చివేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాటిగా మిగతా 2లో

## భారత విదేశాంగ విధానం
# ఒక వ్యక్తి చుట్టూ తిరుగుతోంది

**ఖమేనీ హత్యపై మోదీ ప్రభుత్వం మౌనం 'నైతిక పతనం'**

కేంద్రం మౌనం తటస్థత కాదు.. బాధ్యతారాహిత్యం: సోనియా గాంధీ

ఇరాన్ అధినేత హత్యపై కేంద్రం మౌనాన్ని తప్పుపట్టిన సోనియా గాంధీ

ఇది నైతిక బాధ్యతల నుంచి పారిపోవడమేనని విమర్శ

మోదీ ఇజ్రాయెల్ పర్యటన తర్వాత దాడి జరగడంపై అనుమానం

ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతామని వెల్లడి



అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా చేసిన భీకర దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మిగతా 2లో

## కాంగ్రెస్ లంచాలు తీసుకుని
# వాటికి మళ్లీ అనుమతులు ఇచ్చింది


**బుల్డోజర్లు తెచ్చే వరకూ ఆందోళన కొనసాగిస్తాం**

హైడ్రాకు ఈ అక్రమ వెంచర్లు కనిపించడం లేదా.. వీటికి బీఆర్ఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారు: కవిత

నార్సింగిలో అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లు ఉన్నాయంటూ కవిత ఆందోళన

ఈ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని కవిత డిమాండ్

బీఆర్ఎస్ హయాంలో ఇక్కడి భవనాలకు అనుమతులు ఇచ్చారని విమర్శలు



మూసీ నదిలో భారీ అంతస్తుల భవనాలను కడుతుంటే హైడ్రాకు కనిపించడం లేదా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. నర్సింగిలో మూసీ నదిని ఆక్రమించి నిర్మిస్తున్న భారీ రియల్ ఎస్టేట్ వెంచర్‌పై చర్యలు చేపట్టాలని కోరుతూ మిగతా 2లో

## ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై మంత్రుల సమీక్ష




- ములుగు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు.
- జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇవాళ ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మిగతా 2లో

## ప్రతి మహిళా సంఘం సభ్యురాలికి రూ. 10 లక్షల ప్రమాద బీమా



- మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రమాద బీమా, లోన్ బీమా పథకాలు ఆర్థిక రక్షణ కవచంలా నిలుస్తున్నాయని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తెలిపారు.
- మహిళల కుటుంబాలకు భరోసా కల్పించడం, వారి ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. మిగతా 2లో

హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గపరిధిలోని ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు.

16 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు.

16 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు.

BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు చెక్కులు అందజేయడం నిజంగా అభినందనీయమని ప్రశంసించారు.

## ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు..
# అతిపెద్ద నేరం.

**ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేసిన కేటీఆర్**

**రూల్స్‌కు పాతరేసి ఇసుక మాఫియా: కేటీఆర్**

ఈ కాళేశ్వరం బ్యారేజీలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్‌ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గపరిధిలోని ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు. 16 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు మిగతా 2లో

## ప్రధాని సీటు ఖాళీ అవ్వదు.. రాహుల్ ఆశలు వదులుకోవడమే బెటర్



- రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సంకేతాలు ఇవ్వడం దేశంపై ఒక గ్రహణంలాంటిదేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శలు చేశారు.
- ప్రధానమంత్రి కుర్చీ అనేది కుటుంబ వారసత్వం కాదని, ఒక చిరునవ్వు, ఒక తలాడింపుతో బహుమతిగా ఇచ్చేది కాదని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సంకేతాలు ఇవ్వడం దేశంపై మిగతా 2లో

## పెద్దపులి నాగారం గ్రామంలో రైతులకు వ్యవసాయంపై అవగాహన సదస్సు




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 05:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో రైతు వేదిక వద్ద రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులకు మట్టి నమూనా పై శిక్షణ కార్యక్రమం అధికారులు రైతు పొలంలో చేసి చూపించడం జరిగింది పంటలు పండించడం పై అవగాహన కల్పించారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధికారి ఏడిఏ సుధారాణి, ఏవో నాగమణి, ఏఈఓ దినా తో పాటు యొక్క కార్యక్రమంలో గ్రామ రైతులు గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున ఈ యొక్క అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ

### బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జూలకంటి సాయి కృష్ణ గౌడ్



నేరేడ్ మెట్, మార్చి 5:**(నేటి శుభోదయ):** హోలీ పండుగ సందర్భంగా సమాజ సేవలో ముందుండే జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులను సన్మానిస్తూ నేరేడ్మెట్ 188 డివిజన్‌లో సేవా కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జూలకంటి సాయి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జెజె నగర్‌లోని ఆయన నివాసం వద్ద స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ కష్టపడే పారిశుద్ధ కార్మికులు సమాజానికి అసలైన సేవకులని అన్నారు. వర్షం, ఎండ తేడా లేకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యతను నిర్వర్తిస్తున్న వారి సేవలు అమూల్యమని పేర్కొన్నారు. పండుగ వేళల్లో కూడా విధులు నిర్వహిస్తూ నగర పరిశుభ్రతకు కట్టుబడి పనిచేస్తున్న కార్మికులకు కృతజ్ఞత సూచకంగా ఈ చీరలను అందజేస్తున్నామని తెలిపారు. పారిశుద్ధ కార్మికుల పట్ల గౌరవ భావన పెంపొందించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్రావు, శ్రీనివాస్, రవీందర్, నవీన్, రాజేష్ గౌడ్, రాజు, అవినాష్, శ్యాం ప్రసాద్, నవీన్, హరీష్, వినయ్ సాయి, రాజేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## "అవ్వ ఇదిగో నీ పెన్షన్"

## సర్పంచ్ చొరవతో వృద్ధురాలికి మళ్లీ జీవన భరోసా

### ఆన్‌లైన్‌లో 'మరణం'గా నమోదు...


### ఆధారాలతో సరి చేసి పింఛన్ అందించిన పల్లె బ్రదర్స్



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్ణకోట యాదమ్మకు జరిగిన అన్యాయం సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్ చొరవతో సరి అయింది. యాదమ్మకు 2014 నుంచి 2019 అక్టోబర్ వరకు వితంతు పింఛన్ వస్తుండేది. అయితే 2019లో ఆన్‌లైన్ నమోదు సమయంలో పొరపాటుగా ఆమె మరణించిందని నమోదు కావడంతో పింఛన్ పూర్తిగా నిలిచిపోయింది.వృద్ధాప్యంతో పాటు అంగవైకల్యం కూడా ఉండటంతో యాదమ్మ జీవనం చాలా కష్టంగా మారింది. ఈ పరిస్థితిని గమనించిన సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలోని పల్లె బ్రదర్స్ ఆమెకు 2019 నుంచి ప్రతి నెల రూ.1000 చొప్పున స్వంతంగా ఆర్థిక సహాయం అందిస్తూ వచ్చారు.తర్వాత అసలు సమస్య ఏమిటో తెలుసుకోవడానికి పల్లె బ్రదర్స్ అధికారులు వద్ద విచారణ జరిపారు. ఆన్‌లైన్‌లో యాదమ్మ మరణించిందని నమోదైన కారణంగా పింఛన్ ఆగిపోయిందని తెలిసింది. వెంటనే ఆమె బ్రతికే ఉన్నట్లు ఆధారాలు సమర్పించి సమస్యను పరిష్కరించారు. దీంతో ఈ నెల నుంచి యాదమ్మకు రూ.2016 వృద్ధాప్య పింఛన్ మళ్లీ మంజూరు అయ్యింది.ఈ సందర్భంగా యాదమ్మ మరియు ఆమె కుటుంబ సభ్యులు సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్ మరియు పల్లె బ్రదర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ నరేష్, వార్డ్ సభ్యులు మల్లేష్ యాదవ్, అరవింద్, మాధవులు, గ్రామ యువకులు మల్లేష్ గౌడ్, కుమ్మరి కరుణాకర్, మావిళ్ళ రమేష్ యాదవ్, కర్ణకోట వినోద్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప్ కుమార్, కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు.


## నూతన సీఐ రాఘవేందర్ రెడ్డి ని సన్మానించిన

### గంగారం సర్పంచ్ దేవేందర్ నాయక్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 05:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా రాఘవేందర్ రెడ్డి బాధ్యతలు తీసుకోవడం జరిగింది అనంతరం గంగారం సర్పంచ్ దేవేందర్ నాయక్ తో పాటు ఉపసర్పంచ్ మహేందర్ సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్,ఎం శ్రీనివాస్, ఎం విజయ్, మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు

## ఏఐసీసీ అగ్రనేతలకు ఘనస్వాగతం పలికిన దేప భాస్కర్ రెడ్డి




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 05:): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (డిప్యూటీ సీఎం) మల్లు భట్టి విక్రమార్క కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుక ఈ రోజు హైదరాబాద్‌లో వైభవంగా జరగనుంది. ఈ శుభకార్యానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు వస్తున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బాఘేల్ మరియు ఢిల్లీ నుండి విచ్చేసిన నాయకులకు, మాజీ కేంద్ర మంత్రులకు శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి ఒ మెంబర్ఈ దేప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఒక వర్గానికి చెందిన ముష్కరుల చేతుల్లో ధ్వంసమైన పోతురాజు లింగం శ్రీరాముల యాదవ్

### సంఘటనా స్థలానికి రేపు ఉదయం 10 గంటలకు అందెల శ్రీరాములు రాక

### కందుకూరు మండలంలోని హిందువులందరూ బైరాగిగూడకు రావాలని పిలుపు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 05:): మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బైరాగిగూడ గ్రామంలో గత 50 సంవత్సరాలుగా బోనాలు పూజలు అందుకుంటున్న పురాతన పోతురాజు లింగాన్ని ఒక వర్గానికి చెందిన ముష్కరులు జెసిబి సహాయంతో ధ్వంసం చేసి మట్టిలో పూడ్చివేసిన దారుణ ఘటన తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. ఈ సంఘటనతో బైరాగిగూడ గ్రామంలోని హిందువుల ఆధ్యాత్మిక భావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.ఈ విషయాన్ని గ్రామ పెద్దలు సంబంధిత



అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరం మరియు ప్రశ్నార్థకం అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలు ఈరోజు కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు ని వారి కార్యాలయంలో కలిసి జరిగిన ఘటనను వివరించారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన శ్రీరాములు రేపు ఉదయం 10:00 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకుని పోతురాజు లింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తానని గ్రామ పెద్దలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, హిందూ దేవాలయాలు, హిందూ సంప్రదాయాలపై దాడులు జరిగితే మేము మౌనంగా ఉండబోమని, హిందువుల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కావున కందుకూరు మండలంలోని హిందువులందరూ రేపు ఉదయం 10:00 గంటలకు బైరాగిగూడ గ్రామానికి పెద్ద సంఖ్యలో చేరుకుని పోతురాజు లింగం వద్ద నిర్వహించే ప్రత్యేక పూజలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బైరాగిగూడ ఉపసర్పంచ్ ఎలిమినేటి సంజీవ గౌడ్ , మాజీ ఉప సర్పంచ్ పలుస వెంకటేష్ గౌడ్, బిజెపి మండల కార్యదర్శి పండల సత్యనారాయణ, బిజెపి గ్రామ శాఖ



అధ్యక్షుడు శివ ప్రసాద్ గౌడ్, వార్డు సభ్యులు ఈ నాగేష్, కటికల శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి**

**భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరు కావాలి**

**విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలి**

**కోదాడ క్రాస్ రోడ్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (బాలికల) ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థులు ఏలాంటి భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు



కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (బాలికల) ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, కోడిగుడ్లు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డు లెక్కలను క్షుణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారం అన్నం, కూరలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్దం కావాలని హితబోద చేస్తూ, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, పరీక్షలకు మరో 9 రోజులు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. ఒత్తిడి ని అధిక మిచ్చేందుకు కొంత సమయం శ్వాస సంబంధిత వ్యాయామాలు, యోగా లాంటివి విద్యార్థులు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని తెలిపారు. బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని, ఆరోగ్యంగా ఉంటే చదువు మీద దృష్టి పెడుతామని కలెక్టర్ సూచించారు. మనం చదువు



పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఏకాగ్రతతో సిద్దమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీవో జ్యోతి, ప్రిన్సిపాల్ కె. శ్రీ లత, వైస్ ప్రిన్సిపాల్ డి. సంధ్యారాణి, ఉపాధ్యాయులు సిహెచ్. ఏల్లిశ్వరి, జి. సంధ్యారాణి, కె. విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణకు ప్రణాళిక కు సిద్ధం

**ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ**

**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ డి.రామారావు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం గురువారం ఏర్పాటు చేసుకొని '99 రోజుల కార్యాచరణ (ఆక్షన్ ప్లాన్) ను సిద్ధం చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.రామారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన '99 రోజుల కార్యక్రమం' ను జిల్లాలో మార్చి 6 నుండి 12 జూన్ వరకు వైద్య ఆరోగ్యశాఖ చేయవలసిన పనులను డైరెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ, హైదరాబాద్ ఆదేశాలను జారీ చేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, బస్తీ దవాఖానాలలో కార్యాలయాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం మరియు పరిపాలనా నిర్వహణను మెరుగుపరచాలని, పరిశుభ్రత, సానిటేషన్ డ్రైవ్ నిర్వాహించాలని, 6 నుండి 15 వరకు (10 రోజులు) 'ప్రత్యేక పరిశుభ్రత, శానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలని, జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, పల్లె, బస్తీ దవఖానాల ప్రాంగనాలు, పరిసరాలు, చుట్టుపక్కల చెత్త, స్క్రాప్ మెటీరియల్స్, విరిగిపోయిన కుర్చీలు, ఫర్నిచర్, ఉపయోగంలో లేని వస్తువులు, పరికరాలు కాలం చెల్లిన మందులను తగు జాగ్రత్తలతో తీసివేయడం, తొలగించడం చేయాలనీ, కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కలను పెంచి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం, కిటికీలు, తలుపులు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, ఫ్యాన్స్, వాష్ బేసిన్స్, బాత్రూంలలో అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడం, జనరేటర్స్, ఆటో పవర్ బ్యాకప్ పరికరాలు



సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తనిఖీ చేయడం, కార్యాలయాల్లో ఫైల్స్, రికార్డ్స్, పెండింగ్ ఫైల్స్ తీసివేయడం, రిజిస్టర్లు అప్డేట్ చేయడం, అడ్మినిస్ట్రేటివ్ విభాగలు, లాబోరేటరీలు, క్షేత్రస్థాయిలో వున్న ఆరోగ్య ఉప కేంద్రాలలో కూడా సమగ్రంగా స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, ఈ–ఔషదీ, ఈ–ఉపకరణ్, ఈ–హెచ్.ఐ.ఎం.ఎస్, ఇతర ఈ–పోర్టల్స్ లో ఎంట్రీస్ ను సకాలంలో అప్డేట్ చేయాలని, 6వ తేది నుండి 31 వరకు మాతా శిశు సంక్షేమ కార్యక్రమాలు, ఇమ్యూనైజేషన్ కార్యక్రమాలు, గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కళాశాలలో వున్న స్పెషలిస్ట్ డాక్టర్లచే ప్రత్యేక మెడికల్ క్యాంప్స్, ఆర్.బి.ఎస్.కే. డాక్టర్లు, సిబ్బందిచే హాస్టల్ల పర్యవేక్షణ, మార్చి 8 నాడు జిల్లాలో హెచ్.పి.వి వ్యాక్సిన్ ను ప్రారంభం చేయడానికి డైరెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని, ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మహిళా ఉద్యోగులకు ప్రత్యేక మహిళా సాధికారికతను పెంపోందించే కార్యక్రమాలు నిర్వహించడం, ఏప్రిల్ 7న, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సంధర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం, జూన్ 2 నాడు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు వైద్యసేవలు అందించడానికి కార్యాచరణ సిద్ధం చేసి, జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని సిద్ధం చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు.

## జేఎన్టీయూహెచ్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మెరిసిన ప్రియదర్శిని విద్యార్థినులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ విడుదల చేసిన ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో, ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. సిఎస్సి విభాగానికి చెందిన తేనె మోహిత 9.25, కోడె అఖిల 8.95, టి అనక 8.4, యు నాగేశ్వరి 8.3 జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభను చాటారు. ఏఐడీ విభాగానికి చెందిన ఏ త్రివేణి, జై హన్సిక రెడ్డి 8.45, జీ చిన్మయి రెడ్డి 8.3 జీపీఏ సాధించారు. సిఎస్ఎం విభాగానికి చెందిన టి.అంకిత, వై.లక్ష్మీ ప్రసన్న 8.9, కే.ప్రసన్న 8.6 జీపీఏ సాధించారు. ఈసీఈ (ఈసిఈ) విభాగానికి చెందిన పి జోష్న 9.4, బి పూజ 8.65 జీపీఏ సాధించి కళాశాలకు గర్వకారణమయ్యారు. ఈ సందర్భంగా అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు అభినందించారు. విద్యార్థినుల క్రమశిక్షణ, అధ్యాపకుల నిబద్ధత, నాణ్యమైన బోధన ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థినుల అంకితభావం, క్రమశిక్షణతో కూడిన అధ్యయనం, అధ్యాపక బృందం నిరంతర మార్గనిర్దేశం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని, అకడమిక్ ఎక్సలెన్స్‌తో పాటు నైతిక విలువలు, పరిశ్రమకు సిద్ధమైన నైపుణ్యాలే మా లక్ష్యమని, ఈ ఫలితాలు ఆ దిశగా మా ప్రయాణాన్ని ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. కళాశాల ఎకనామిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఈ విజయం విద్యార్థినుల శ్రమకు ప్రతిఫలం మాత్రమే కాదు, వారి భవిష్యత్ కెరీర్‌కు పునాది. మరింత పరిశోధన, ఇన్నోవేషన్ దిశగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాధిపతులు ఐ నరసింహారావు, ఎం వెంకటేశ్వరరావు, డి రమేష్, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎంపీ డీకే.అరుణమ్మ ఆదేశాలతో గూడూర్‌లో పశు వైద్యశాల ఏర్పాటుకు చర్యలు




( నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 05:): రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూర్ గ్రామంలో పాడి పశువుల సంరక్షణ కోసం పశు వైద్యశాల ఏర్పాటు చేయాలని కొత్తూరు మండల బీజేపీ అధ్యక్షుడు అత్తాపురం మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు పాలమూరు ఎంపీ పాలమూరు ఎంపీ డీకే.అరుణమ్మ వైద్యశాల ను కలిసి గూడూర్ గ్రామంలో పశు వైద్యశాల నిర్మాణంతో పాటు వైద్యుడిని నియమించాలని కోరారు.వినతిని సానుకూలంగా స్వీకరించిన ఎంపీ అరుణమ్మ,గూడూర్ గ్రామంలో పశు వైద్యశాల ఏర్పాటు చేసి డాక్టర్‌ను నియమించేందుకు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా గూడూర్ మరియు పరిసర గ్రామాల పాడి పశువుల సంరక్షణకు సహకరించిన ఎంపీ అరుణమ్మకి అత్తాపురం మహేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గంజాయి కేసులో నిందుతులకు 20 ఏండ్ల జైలు శిక్ష, 2 లక్షల జరిమానా

ఖమ్మం, నేటి శుభోదయ ::: గంజాయి కేసులో ముగ్గురు నిందుతులకు ఒక్కొక్కరికి 20 ఏండ్ల జైలు శిక్ష, 2లక్షల జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె. ఉమాదేవి తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... 2021 ఏడాది ఏప్రిల్ 7 న రఘునాథపాలెం పోలీసులు ఆధ్వర్యంలో వెంకటాపాలెం గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన కారు ను తనిఖీ చేయగా 30లక్షల విలువ గల 194 కేజీల గంజాయిని గుర్తించారు. నిందుతులకు అదుపులో తీసుకునే విచారించగా అక్రమార్జన కోసం డొంకరాయ నుండి హైదరాబాద్ గంజాయి సరఫరా చేస్తున్నట్లు విచారణ వెల్లడైంది. నిందుతులు, బోడ వాల 26 సం,, అనసేయులుతండా, దండేగా (వి), పెద్దగూడూరు, మహబూబాద్ జిల్లా కొండపల్లి రవితేజ 25 సం, సారపాక బూర్గంపాడు మండలం. బొజ్జ వంశీ 22 సం, బూర్గంపాడు మండలం, సారపక చెందిన నిందుతులపై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో ఎన్ డిపిఎస్ , 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిన అప్పటి విచారణ అధికారలు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి , అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ సాంబశివరావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (ఎస్ ఐ )) హోంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్ ను పోలీసు అధికారులు అభినందించారు.

## ప్రతి పౌరుడికి ఆధార్ అందేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి,మార్చి- 05 నేటి శుభోదయ: ప్రతి పౌరుడికి ఆధార్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆధార్ అప్ డేట్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.... జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివి ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండాలని, ఆధార్ కార్డు ఉన్న విద్యార్థులకు అవి అప్డేట్ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రోజులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పర్యటించి ఆధార్ కార్డు ప్రతి విద్యార్థికి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రతి పౌరుడు కి ఆధార్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆధార్ లేకుండా ఎవరు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆధార్ కార్డు లేని వ్యక్తులను గుర్తించి వారికి నూతన ఆధార్ కార్డు జారీ చేయడంతో పాటు ఆధార్ కార్డు సవరణ, అప్ డేట్ కూడా ఎప్పటికప్పుడు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్-అగ్నివీర్ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి మార్చి-05 నేటి శుభోదయ: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు అవకాశాన్ని ఇండియన్ ఎయిర్ఫోర్స్ ,అగ్నివీర్ లో ఉద్యోగం ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారు రెండు రకాల నోటిఫికేషన్ విడుదల చేశారు అని మొదటిది ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల నుంచి ఉత్సాహంగా ఉన్న అభ్యర్థులకు ఈనెల 9వ తేదీన గుంటూరులో జరిగే అగ్ని వీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ 2026 నకు సంబంధిత, అవసరమైన పత్రాలు తీసుకువెళ్లి ర్యాలీలో నేరుగా పాల్గొనే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు. మరొక నోటిఫికేషన్ అగ్ని వీర్ వాయు నందు అవివాహిత అభ్యర్థులు 2027 రిక్రూట్మెంట్ కోసం 22 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు మాత్రమే సంబంధిత ఉద్యోగాల కోసం మార్చి 10 లోపల ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్మెంట్ వెబ్సైట్ ద్వారా లాగ్ ఇన్ అయి ఈనెల 10వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రెండు నోటిఫికేషన్ కూడా ఇంటర్మీడియట్ విద్యార్హత అని ఇతర వివరాలకు అగ్నివీర్ వాయు వెబ్సైట్ లేదా ఈ కింది మాధ్యమాల ద్వారా సంప్రదించవచ్చు https://iafrecruitment.edcil.co.in లేదా https://agnipathvayu.cdac.in క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పూర్తి సమాచారం పొందవచ్చని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సీతమ్మ సహనం, సేవాభావం అందరికీ ఆదర్శం

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: కనకబండి సీతమ్మ సహనం, సేవాభావం నేటి ప్రజలకు ఆదర్శం అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన కనకబండి సీతమ్మ సంస్మరణ సభ సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రామాయణం లో సీతమ్మ కు ఎంతో ఓపిక మనం చదువుకున్నాం కానీ ఈ కనకబండి సీతమ్మ ను 35 సంవత్సరాల గా మేము చూశాం అని పేర్కొన్నారు. సితయ్య జిల్లా నాయకుడు గా సర్పంచ్ గా ప్రజలలో నిలవడానికి కారణం సీతమ్మ అని తెలియజేశారు. గ్రామంలో సిపిఐ నీ మేజర్ పార్టీ గా నీలపటం లో సీతమ్మ సలహా, సూచనలు ప్రాముఖ్యమైనవన్నీ తెలియజేశారు.సీతమ్మ సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు.సీతమ్మ జీవితం నేటి తరానికి ప్రేరణ అని, ఆమె సేవలు ఎప్పటికీ మర్చిపోలేని తెలిపారు.సీతమ్మ కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ తరుపున సంతాపం



తెలియజేస్తూ, ఆమె ఆశయాలను నెరవేర్చడానికి పార్టీ సదా సిద్ధంగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, సిద్ధినేని కర్ణ కుమార్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు పొలంపల్లి నాగేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, పొల్తియ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్ గ్రామ శాఖ సభ్యులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## చదువుతోపాటు క్రీడలలో రాణించాలి సర్పంచ్ కృష్ణవేణి శీను

### ప్రజల కోసం ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్డ్స్, చిల్డ్రన్స్ పార్క్ స్థలంలో మొక్కలు నాటిన సర్పంచ్ కృష్ణవేణి శ్రీను



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 05:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామంలో.. సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి శీను మాట్లాడుతూ.. యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ ప్రత్యేక చొరవతో వాలీబాల్ కోర్స్ వాకింగ్ ట్రాకర్ షాట్ పుట్ లాంగ్ జంప్ వాలీబాల్ చిల్డ్రన్స్ కి ఆటస్థలం క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయడం జరిగింది యువత చదువుతోపాటు క్రీడలలో ఆసక్తి పెంచుకోవాలన్నారు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని త్వరలో కానిస్టేబుల్ విడుదల కానుండడంతో అర్హత కలిగిన యువత ఇప్పటి నుండే కసరత్తు ప్రారంభించాలని సూచించారు సర్పంచ్ దయాల కృష్ణవేణి శ్రీను ప్రత్యేక చొరవ తీసుకొని యువతను ప్రోత్సహించడం గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ మరియు వాకింగ్ ట్రాక్ వాలీబాల్ కోర్సు మరియు చిల్డ్రన్స్ పార్క్ స్థలంలో మొక్కలు నాటడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీను మరియు వార్డు సభ్యులు సత్యనారాయణ చారి మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి శివ గ్రామ యువకులు, పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తిరుపతి, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. గురువారం తెల్లవారుజామున ఆలయానికి చేరుకున్న ఆయన, స్వామివారికి నిర్వహించే ప్రత్యే సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెల్లవారుజామున శ్రీవారి సేవలో పాల్గొనడం అత్యంత ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని పేర్కొన్నారు. ఆ కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా తాను ప్రార్థించినట్లు వెల్లడించారు. దర్శనం అనంతరం ఆలయ పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా, టీటీడీ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పై అవగాహన



మధిర, నేటి శుభోదయ ::: మధిర మండలం పీహెచ్ సీ వైద్య అధికారి డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు ఆదేశాల మేరకు అడిషనల్ డీ ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ చంద్ నాయక్, డిప్యూటీ డీ ఎమ్ అండ్ హెచ్ ఒ డాక్టర్ వేణు మాధవరావు సూచనల మేరకు పాఠశాల యుక్త వయసు కల్గిన ఆడపిల్లలకు హ్యూమన్ పాపులోమా వైరస్(హెచ్ పి వి ) అనగా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ వ్యాదిపై సంపూర్ణ అవగాహన చేయమన్నారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం స్థానిక మధిర టీవీఎం స్కూల్ నందు 8,9,10వ తరగతి ఆడపిల్లలకు కాన్సర్ వ్యాది పై వైద్య బృందం సంపూర్ణముగా అవగాహన పరిచారు. అదే విధంగా త్వరలో నిర్వహించబోయ హెచ్ పి వి వాక్సిన్ 14 సంవత్సరాల నిండి 15 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు (ఆరోగ్య సిబ్బంది సర్వే చేసి, లిస్ట్ అవుట్ చేసిన ఏజ్ (గ్రూప్) ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని వారు వివరించారు . అదే విధంగా పదవ తరగతి పిల్లల పరీక్షలు వ్రాసే వారికీ మానసిక దృఢత్వము ఏ విధంగా సిద్ద పడాలి అనే విషయం మాన శిక వైద్య సేవలు ఉచితంగా 14416 టోల్ ఫ్రీ నంబర్ కు మానసికంగా ఆరోగ్యం బాగా లేనప్పుడు కాల్ చేస్తే ఉచితం గా వైద్య సేవలు సెల్ ఫోన్ ద్వారా ప్రత్యేక వైద్య నిపుణులు సలహాలు ఇచ్చి ఉచితంగా మందులు వ్రాస్తా రు (ఫోన్ లోనే ప్రిస్కిప్షన్ పెడతారు)అవి స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ఉచితం గా ఇస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు, మధిర పల్లె దవఖాన వైద్యురాలు డాక్టర్ జాహ్నవి, టీవీఎం హెడ్ మాస్టర్ సత్యజిత్ రావు హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య, ఆరోగ్య విస్తీర్ణఅది కారి (హెచ్ ఈఓ)యస్. గోవింద్ ఎఎన్ఎమ్ వి విజయ్ కుమారి పాఠశాల ఉపాధ్యాయులు ఎర్ర శ్రీనివాసరావు జీ వెంకట్రావమ్మ, ఆశ కార్యకర్త మార్తమ్మ పాల్గొన్నారు.

## సీఎం చేతుల మీదుగా ఈ నెల 8న బమ్మకున్-ఉద్-దౌలా చెరువు ప్రారంభం

### ప్రారంభానికి సన్నహ ఏర్పాట్లను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథన్.



హైదరాబాద్,మార్చి 05(నేటి శుభోదయ):చారిత్రక బమ్మకున్-ఉద్-దౌలా లేక్ ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది.ఈ నెల 8వ తేదీ ఆదివారం సాయంత్రం 7.30 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ చెరువును ప్రారంభించనున్నారు. కూకట్‌పల్లి లోని నల్లచెరువు ప్రారంభోత్సవానికి కూడా ముహూర్తం ఖరారైంది.ఈ నెల 9వ తేదీన నల్లచెరువును ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బమ్మకున్-ఉద్-దౌలా చెరువును గురువారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.చెరువు సుందరీకరణ పనులను తిలకించారు.చెరువు కట్టతో పాటు..ఖాళీ ప్రదేశాల్లో నాటిన ఔషధ మొక్కలను పరిశీలించారు.పిల్లలు ఆడుకునే ప్లే ఏరియాలతో పాటు..అన్ని వయసులవారు సేద దీరేందుకు వీలుగా చెరువు కట్టపై ఏర్పాటు చేసిన గజబోలు (గుమ్మటాలు) ను చూశారు.పాతబస్తీ సంప్రదాయాలు ఉట్టి పడేలా ఏర్పాటు చేసిన ప్రధాన ద్వారం,చెరువు చరిత్రను వివరించిన బోర్డులను పరిశీలించారు.చెరువును ప్రారంభించిన తర్వాత జరగనున్న సభ ఏర్పాట్లను కూడా హైడ్రా కమిషనర్ పరిశీలించారు.హైడ్రా అదనపు కమిషనర్ ఆర్ సుదర్శన్,అదనపు సంచాలకులు వర్ల పాపయ్యతోపాటు..పోలీసు శాఖ అధికారులుహైడ్రా కమిషనర్ వెంట ఉన్నారు.సభా ఏర్పాట్లపై సమీక్షించారు.

## మాణికమ్మగూడ గ్రామానికి 26 లక్షలు నిధులు విడుదల ఏనుగు లోకేశ్వర్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 05:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల మాణికమ్మగూడ గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు ఏనుగు లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చొరవతో గ్రామానికి డెవలప్మెంట్ కి హెచ్ఎండిఏ కింద కే ఎల్ ఆర్ స్పెషల్ ఫండ్ సహకారంతో 15 లక్షలు సీసీ రోడ్ల కోసం మరియు డ్రైనేజ్ 5 లక్షలు గ్రామంలో లైటింగ్ కొరకు 6 లక్షలు మొత్తం గ్రామానికి 26 లక్షల రూపాయలను గ్రామానికి మంజూరు చేయించినందుకు ప్రత్యేకంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి గ్రామస్తులు తరపున ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు ఏనుగు లోకేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, వెంకటేష్ గౌడ్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## త్రివేణి లో ఘనంగా వీడ్కోలు వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల స్థానిక త్రివేణి పాఠశాల యాజమాన్యం వారు పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక హరిత గార్డెన్స్ నందు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా న్యూరో సైకియాట్రిస్ట్ శ్రీ దివ్య రెడ్డి పాల్గొని పిల్లలకు పరీక్షలకు సంబంధించి పలు సూచనలు తెలియజేశారు. పరీక్షలలో భయం లేకుండా ధైర్యంగా రాయడం కోసం పలు సూచనలు చేశారు.సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని, గమ్యం చేరుకోవడం కోసం గట్టిగా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. త్రివేణి డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తన సందేశం లో గత 22 సంవత్సరాలుగా త్రివేణి ఖమ్మం పదవ తరగతిలో అనేక రాష్ట్రస్థాయి ర్యాంకులను అందించిందని ఇది అంతా కూడా మా త్రివేణి కరికులం మూలాన మాత్రమే సాధ్యపడిందని



తెలియజేశారు. ఈ ర్యాంకుల సాధనలో నిష్ణాతులైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సహకారం, మా ప్రణాళిక కలిసి అద్భుతమైన విజయాలను అందుకున్నాము. భవిష్యత్తులో కూడా అంతకుమించి మంచి ర్యాంకులు తేవాలని పిల్లలకు సందేశం పంపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అంటేనే ర్యాంకర్లనీ,సుగుణాల బ్యాంకర్లని,10వ తరగతి ఫలితాలలో మాకు మేమే పోటీ అని తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ వారి యొక్క అనుభూతులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న ,నయీమ్, పదవ తరగతి ఇంచార్జ్ శ్రీధర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై ప్రజాక్షేత్రంలో నిలదీసి నిరుపేదలకు అన్యాయం జరగకుండా న్యాయపోరాటం చేయాలి:పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

### కార్తీక్ రెడ్డి సమక్షంలో ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక.



రాజేంద్ర నగర్,మార్చి05(నేటి శుభోదయ):కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో నిలదీసి నిరుపేదలకు అన్యాయం జరగకుండా న్యాయపోరాటం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తెలిపారు.గురువారం జిహెచ్ఎంసీ118 శంషాబాద్ డివిజన్ నాయకుడు రాచమల్ల జయసింహ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన చిన్నగోల్కొండ గ్రామానికి చెందిన నాయకులు.కార్తిక్ రెడ్డి చేతులమీదుగా బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకుని చిన్నగోల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపిటిసి,పాక్స్ మాజీ డైరెక్టర్ రామగళ్ల జంగయ్య వారి అనుచరులు బీఆర్ఎస్ పార్టీ విధానాలు,నాయకత్వంపై నమ్మకం ఉంచి పార్టీలో చేరడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా బిఆరెస్ పార్టీ ఇంచార్జి కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీని గ్రామాలలో బలోపేతం చేయాలని అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో రామగళ్ల జంగయ్య,సారా బాలరాజ్ గౌడ్,రామగాళ్ల చరణ్ తేజ,ఉస్మాన్,ప్రభాకర్,నగేష్,మొహమ్మద్,షేకర్,సురేష్ ఇతర నాయకులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మంచర్ల మోహన్ పాల్గొన్నారు.అలాగే సీనియర్ నాయకులు కొనమొల్ల శ్రీనివాస్,బుచ్చిరెడ్డి,చిన్నగండు రాజేందర్,మంచర్ల శ్రీనివాస్,కొలను ప్రదీప్ రెడ్డి,సయ్యద్ గౌస్,చిలకమ్రి పరందాములు,పవిత్ర సాగర్,రమేష్ రాథోడ్,వెంకట్ రెడ్డి,గుంటి చరణ్,కుమ్మరి అర్జున్, కుమ్మరి గిరి,హనుమంతు ముదిరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజలకు అందిస్తున్న సేవలను చూసి మరింత మంది నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థులు ఎంపిక




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం(నేటిశుభోదయ)మార్చి 05.: మహబూబాబాద్ పట్టణ క్రీడామైదానంలో ఈ నెల7నుండి 9వరకు శనివారం నుండి సోమవారం వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్(అండర్-14)సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు మండలకేంద్రంలో గల సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఎ.అజయ్ మరియు బి.వర్షిత్ ఎంపిక అయ్యారని తెలుపుటకు సంతోషిస్తున్నాము. గత నెల తొర్లికొండలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎ.అజయ్ మరియు బి.వర్షిత్ లను పాఠశాలలో గురువారం ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అభినందించడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైన ఆసక్తిని పెంచుకోవలని, నిరంతర అభ్యాసం వలన నైపుణ్యాలు మెరుగు పడతయాన్నరు. క్రీడ స్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలన్నరు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, లింగం, సాహెబ్ రావు మరియు వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలోని పలువార్డులను సందర్శించిన సర్పంచ్

### మల్లెల చిన్న సాయిలు(సాయిచరణ్)



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)మార్చి 05.: సిరికొండ మండలకేంద్రంలో గురువారం సర్పంచ్ మల్లెల చిన్న సాయిలు (సాయిచరణ్) ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులతో గ్రామంలోని పలు వార్డులలో సందర్శించి వార్డు ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న శిధిలావస్థలో ఉన్న ఇండ్లు మరమ్మత్తులు చేసుకోవలని లేని యెడల వాడిని తొలగించి శుభ్రంగా చేసుకోవలని ప్రమాదకరంగా ఉన్న పాతబావిలు వెంటనే పూడ్చుకోవలని వాటి యజమనులకు తెలియజేస్తూ నోటీసులు ఇయ్యడం జరిగింది అన్నారు. మునుముందు వర్షకాలంలో నీరు నిలవకుండ ఖాళీ ప్లాట్ల స్థలాల్లో శుభ్రం చేసి మట్టిని పోసుకోవలని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఉండకూడదని వారికి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యామ శోభన్, వార్డుసభ్యులు కనగందుల మురళి, ఎరుకల భదంపురం నర్సయ్య, అల్లిపురం శంకర్, గ్రామ కార్యదర్శి వినీల్, కారోబార్ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు






ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అడిషనల్ డిసిపి ఏఆర్ కుమారస్వామి అన్నారు. శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల స్కూల్ చైర్ పర్సన్ నిషిత శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ అడిషనల్ డిసిపి ఏఆర్ మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఎస్ ఎస్ సి విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతి అందజేశారు, పదో తరగతి పరీక్షకు వెళ్లే విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్ అందజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక నృత్యాలను, జానపద కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అడిషనల్ డీసీపీ ఏఆర్ పిల్లలకు స్వయంగా భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నరసయ్య, ఆర్ ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దంపతులు

### పుట్ట శైలజ మధుకర్



మంథని, మార్చి- 05 నేటి శుభోదయ: మంథని పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో అనంతుల లింగమూర్తి కుమార్తె జ్యోతి సందీప్ వివాహ వేడుకల్లో మంథని ఎమ్మెల్యే పుట్ట మధుకర్ దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పుప్పాల తిరుపతి , గొబ్బరి వంశీకృష్ణ, పూదరి సాగర్ గౌడ్, అనంతుల సాయి తదితరులు ఉన్నారు.

## రేషన్ డీలర్ పై క్రిమినల్ కేసు నమోదు

### ప్రజాపంపిణీ వ్యవస్థలో లోపాలు జరిగితే చర్యలు తప్పవు

### డిసిఎస్ ఓ చందన్ కుమార్ వెల్లడి



ఖమ్మం, నేటి శుభోదయ ::: రేషన్ షాపులో బియ్యం నిల్వలు తక్కువగా వున్న కారణంగా ఒక రేషన్ డీలర్ షాపు డీలర్ పై క్రిమినల్ కేసు నమోదు జరిగిన సంఘటన ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంది.

వివరాలిలావున్నాయి.. చింతకాని మండలం, నాగిలిగొండ గ్రామంలో డిసిఎస్ఓ చందన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ షాపులో నిల్వల లోపం - డీలర్స్ పై 6 ఏ కేసు తో పాటు ,క్రిమినల్ కేసు కూడా నమోదు చేశారు. గురువారం ఖమ్మం జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి ఖమ్మం, చింతకాని మండలంలోని నాగిలిగొండ గ్రామంలో గల రేషన్ షాపు (2242005)ను ఆకస్మిక కంగా తనిఖీలో లోపాలు బహిర్గతం కావడంతో కేసుల పర్వం మొదలైంది. ఈసందర్భంగా డిసిఎస్ ఓ చందన్ కుమార్ మాట్లాడుతూ ప్రజాపంపిణీ ప్రజలకు బియ్యం సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేసే బాధ్యత ప్రతి రేషన్ డీలర్ పై ఉందని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. షాపులో నిల్వ ఉండవలసిన 112.61 క్వింటాళ్ళ సరుకుకు బదులుగా 52.50 క్వింటాళ్ళు మాత్రమే ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, 60.11 క్వింటాళ్ళు నిల్వ తక్కువగా ఉన్నట్లు తేలడంతో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు డి సి ఎస్. ఓ చందన్ కుమార్ వెల్లడించారు. ఇది పేదల హక్కులను హరించే విధంగా వ్యవహరించిన వారిపై కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలోని అన్ని రేషన్ షాపుల డీలర్లు సక్రమంగా రేషన్ బియ్యంను పంపిణీ చేయాలని, నిల్వలలో తేడా వస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్ ) ద్వారా అర్హులైన లబ్దిదారులకు చేరాల్సిన నిత్యావసర సరుకుల పంపిణీలో నిర్లక్ష్యం, అవినీతి జరిగితే చట్టపరమైన చర్యలుశీటాయన్నారు. రేషన్ బియ్యం దారి మళ్లించడం కూడా నేరమేనని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని రేషన్ షాపులపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై యాక్షన్ ఉంటుందని తెలిపారు.

## విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### ఓయూ బిజినెస్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీరాములు



హైదరాబాద్, మార్చి 05:(నేటి శుభోదయ): విద్యార్థులు పూర్తిగా అధ్యాపకులు, పాఠ్యపుస్తకాలపైన ఆధారపడకుండా సొంత పరిజ్ఞానంతో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం డీన్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు అన్నారు. నారాయణగూడలోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం 'బిజ్ స్పియర్ ఫెస్ట్-2026' పేరుతో నిర్వహించిన బిజినెస్ మీట్ ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించి ప్రదర్శనలో ఉంచి ఎగ్జిబిట్స్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని అన్నారు. విద్యార్థులు సృజనాత్మకతను ఉపయోగించి కొత్త పద్ధతులను కనుగొనాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జాగృతి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ డి. జోసఫిన్ రెడ్డి, కార్యదర్శి ఎ. శశికిరణ్ రెడ్డి, ఎన్.నీతారెడి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యమే జయించింది: అక్రమ కేసుల నుండి విముక్తి పొంది.. మొక్కు తీర్చుకునేందుకు తిరుమల నడక యాత్ర చేపట్టిన కవితమ్మ

### కప్పాటి పాండురంగారెడ్డి

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 05:): ర్షచిస్ అవెన్యూ కోర్టులో కుట్రపూరిత కేసుల కొట్టివేత - న్యాయం గెలిచిన వేళ శ్రీవారి చెంతకు కవితమ్మ నూతన రాజకీయ ప్రస్థానానికి సిద్ధమవుతున్న వేళ అలిపిరిలో ఘన స్వాగతం తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో కాలినడకన తిరుమల పయనం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ గారిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు కుట్రపూరితంగా మోపిన అక్రమ కేసులను ఢిల్లీలోని ర్షచిస్ అవెన్యూ న్యాయస్థానం కొట్టివేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని పాండురంగారెడ్డి అన్నారు. ఎటువంటి ఆధారాలు లేని, నిరాధారమైన ఆరోపణలతో పెట్టిన కేసులను న్యాయస్థానం క్లీన్ చిట్ ఇస్తూ తీర్పునివ్వడం సత్యానికి లభించిన విజయమని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ చారిత్రాత్మక విజయానంతరం, తన మొక్కును తీర్చుకునేందుకు కవితమ్మ తిరుపతి అలిపిరి నుంచి తిరుమల గిరులకు కాలినడక యాత్రను ప్రారంభించారు అని వారు అన్నారు

#### అలిపిరి వద్ద నేతల ఘన స్వాగతం

న్యాయపోరాటంలో విజయం సాధించి, నూతన రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో అలిపిరి మెట్ల మార్గం వద్ద కవితమ్మ గారికి తెలంగాణ జాగృతి నేతలు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సంపత్ గౌడ్, మేడ్చల్, మల్కాజ్‌గిరి అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు డి.వీరన్న స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో: తెలంగాణ జాగృతి నాయకులు చలసాని విష్ణుమూర్తి,కుమ్మరి శివశంకర్, ప్రకాశ్,ఉండెల బాబు రావు, శ్రీశైలం తదితర రంగారెడ్డి జిల్లా నాయకులు పాల్గొన్నారు.



#### నూతన రాజకీయ దిశగా అడుగులు


ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. "కవితమ్మ గారిపై జరిగినది ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని నేడు న్యాయస్థానం తీర్పుతో తేలిపోయింది. అగ్నిపరీక్షలో నెగ్గిన మేలిమి బంగారంలా కవితమ్మ గారు బయటకు వచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా సేవే లక్ష్యంగా ఏర్పాటు చేయబోయే నూతన రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ఈ మొక్కుబడి యాత్ర చేపట్టినట్లు" తెలిపారు.

#### రేపు శ్రీవారి దర్శనం

భారీ అనుచర గణంతో అలిపిరి మెట్ల మార్గం ద్వారా నడక సాగించిన కవితమ్మ తిరుమల చేరుకున్నారు. రేపు (6వ తేదీన) ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని. న్యాయ విజయం మరియు రాజకీయ భవిష్యత్తుపై భగవంతుని ఆశీస్సుల కోసం ఈ యాత్ర ప్రాధాన్యత సంతరించుకుందని పాండురంగారెడ్డి అన్నారు. కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# ఉపాధి హామీ పని లేకపోతే బతికేది ఎట్లా..?

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ. ఉపాధి హామీ పథకం పేరు మార్చడం కాదు పేదల బతుకు మార్చండి. 200 రోజులు పని దినాలు, రోజు కూలీ రూ.800/- ఇవ్వాలి. ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామంలో ఉపాధి కూలీలతో పని ప్రదేశంలో సమావేశం.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 5: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన కూలీల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ.ఉపాధి హామీ పథకం లేకపోతే గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు ఎలా బ్రతుకుతారని గ్రామీణ పేదలకు పని హక్కుగా ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని భద్రత లేని విబి జి రాంజీ పథకంగా పేరు మార్చడం వల్ల ఏం ప్రయోజనం ఉందని ప్రశ్నించారు. పథకాల పేరు మార్చడం కాదు మార్చాల్సింది పేదల బతుకులను అన్నారు. యూపీఏ ప్రభుత్వంలో కమ్యూనిస్టుల పోరాటం ద్వారా ఈ పథకాన్ని తేవడం జరిగిందని దేశ చరిత్రలోనే గ్రామీణ పేదలకు 100 రోజుల పనిని గ్యారెంటీ కల్పిస్తూ వచ్చిన మొట్టమొదటి పథకం అన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతి ఏటా తూట్లు పొడుస్తూ సరిపడ నిధులను కేటాయించడం లేదని క్రమంగా ఈ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తుందన్నారు. ఈ పథకానికి కేటాయించే నిధులు ఏ మూలన సరిపోవటం లేదని పెరుగుతున్న డిమాండ్ కనీస వేతనాలను దృష్టిలో పెట్టుకొని సంవత్సరానికి రెండు లక్షల యాభై వేల కోట్లు ఈ పథకానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని పని దినాలు 200 రోజులకు పెంచాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పనికి అవసరమైన పనిముట్లను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలని గడ్డపార, నీటి చార్జీలు,రవాణా చార్జీలు ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలని అన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ బిల్లుతో ఉచిత కరెంటు కూడా ఆగిపోయే ప్రమాదం ఉందని. విత్తన సవరణ బిల్లుతో రైతులు నష్టపోయే అవకాశం ఉందని వెంటనే ఈ రెండు చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని, కూలీల సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ పోరాటానికి పిలుపునిస్తుందని ఎమ్మార్వో, కలెక్టర్ కార్యాలయాల ముందు కూలీలతో ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామేల్ కందుకూరి జగన్, డి జగదీష్,మండల కార్యదర్శి సీహెచ్ బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు పి జగన్ పార్టీ నాయకులు ఆమనగంటి వెంకటేష్, నీరుడు బిక్షపతి, ముసలయ్య, ఎల్లేష్, స్వప్న, నరసింహ, దాసు, జంగయ్య, యాదగిరి, పురుషోత్తం, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఓరుగల్లు నుంచి ఢిల్లీ కి రాజ్యసభ సభ్యులు గా వేం నరేందర్ రెడ్డి ..

### అభినందనలు తెలిపిన అనిల్ కుమార్ యాదవ్..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : తెలంగాణ రాష్ట్ర నుంచి ఖాళీ అయిన రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించింది పార్టీ అధిష్టానం ముందుగా ఒక స్థానానికి అభిషేక్ మను సింఘ్వీ పేరును ప్రకటించగా రెండోవ స్థానానికి తీవ్ర



పోటీ నెలకొంది. అయితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుడు చిరకాల మిత్రుడు వేం నరేందర్ రెడ్డి పేరును ఖరారు చేయడంతో ఉత్కంఠ తెరపడింది. చేవెళ్ల, మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గల ఇంచార్జ్ గా శాసనసభ ఎన్నికలలో వేం నరేందర్ రెడ్డి పాత్ర కీలకంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన నేతగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మిన ఆత్మబంధువు గా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ అధికారం దిశగా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకెళ్లడంలో రేవంత్ రెడ్డి మార్క్ రాజకీయం కనిపించింది. అనేక రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ వేం నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రతిపాదించి నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ప్రత్యేకంగా వేం నరేందర్ రెడ్డి నివాసంలో కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతాయని అన్నారు. భారతదేశ రాజ్య పాలన బాధ్యతలు కాంగ్రెస్ పార్టీకి అప్పగించడానికి ప్రజలు సమయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. అగ్రరాజ్య అమెరికా అధ్యక్షుడికి నరేంద్ర సరెండర్ అయ్యాడని అది దేశ సమగ్రతకు విఘాతం అని అన్నారు. తెలంగాణ గడ్డ నుంచి ఢిల్లీ పార్లమెంట్ లోకి వేం నరేందర్ రెడ్డి ప్రాతినిధ్యం వహించడంతో దేశంలో రేర్ మార్క్ రాజకీయానికి తొలి అడుగు పడింది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి మరో సారి అధికారంలోకి వస్తారని, దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ ప్రధాని పీఠాన్ని అధిష్టిస్తారని తన ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు కాంప్రమైజ్డ్ పీఎం ని దేశం చూసింది ఇకపై పోరాడే సత్తా ఉన్న వీరుడిని దేశం ప్రధానిగా చూడబోతుందని జోస్యం చెప్పారు.



## గ్రామాభివృద్ధికి 99 రోజుల ప్రణాళిక అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం



కేశంపేట, నేటి శుభోదయ: మండలంలోని గ్రామ పంచాయతీల్లో అమలు చేయనున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ)పై జిల్లా కలెక్టర్ గురువారం మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం అమలు విధానం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, శాఖల బాధ్యతలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ 99 రోజుల ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో జి. రవిచంద్ర కుమార్ రెడ్డి, తహసీల్దార్ రాజేందర్ రెడ్డి, మండల వైద్యాధికారి డా. నికిత, మండల విద్యాధికారి ఎం. చంద్రశేఖర్, అనిమల్ హస్బెండ్రీ అధికారి నివేదితతో పాటు ఐసీడీఎస్ సూపర్వైజర్లు, ఏపీఓ, ఏఈలు, ఏఈఓ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అభిలాష్ రావు జన్మదిన వేడుకలు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి మార్చి 05, 2026.: దివంగత కార్మిక నాయకుడు ఎం. సుదర్శన్ రావు తనయుడు అభిలాష్ రావు జన్మదినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కూకట్ పల్లిలోని వారి నివాసంలో అభిమానులు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలకతీతంగా తరలివచ్చిన శ్రేణులకు ఎం అభిలాష్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవలు అందించిన తన తాత ఎం రామచందర్ రావు, తన తండ్రి ఎం సుదర్శన్ రావు లో ప్రజలకు ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. వారి బాటలోనే తాను ప్రజలకు సేవనందిస్తానని స్పష్టం చేశారు. తన జన్మ దినోత్సవ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన వారితోపాటు సోషల్ మీడియాలో, ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం అభిలాష్ రావుకు పలువురు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఏబీవీ పురంలో సైతం అభిలాష్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పి రఘునందన్ నేత, ఎం రామ్మోహన్ రావు, మహేష్, దేవేందర్, వీరేందర్, కగేష్, సాయి, శ్రీధర్, వేణు, మధు, భాస్కర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## రంగులు మారుస్తూ పొంగులేటి రాఘవ కన్స్ట్రక్షన్ అక్రమ మైనింగ్ పై సీఎం రేవంత్ రెడ్డి మీ చర్యలు ఇంతేనా.?

**పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్ ప్లాంట్‌ను సీజ్ చేయాలి:కృశాంక్.**

**111 జీఓను తుంగలో తొక్కి మైనింగ్:ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ ఆరోపణ.**



రాజేంద్రనగర్,మార్చి 5 (నేటి శుభోదయ):ప్రతిపక్ష నాయకులు ఎవరైనా అటు వెళితే క్షణాల్లో రాఘవ కన్స్ట్రక్షన్ పేరు పై రంగులు వేసి అక్రమ మైనింగ్ చేస్తున్న పొంగులేటి రాఘవ రెడ్డి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దిక్కు మాలిన చర్య అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృశాంక్ ఆరోపించారు.గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నిర్వహిస్తున్న అక్రమ మైనింగ్ ప్లాట్ ను సందర్శించడానికి అటుగా వెళితే క్షణాల్లో రాఘవా కన్స్ట్రక్షన్ అనే పేరును మాయం చేసి అక్రమ మైనింగ్ చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకొని మంత్రి పదవి నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.అనంతరం రాఘవ కన్స్ట్రక్షన్ అక్రమ మైనింగ్ చేస్తున్న ప్లాంట్‌ను తక్షణమే సీజ్ చేయాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ డిమాండ్ చేశారు.ఔటర్ రింగ్ రోడ్‌కు సుమారు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న ఈ ప్లాంట్ ఎలాంటి అనుమతులు లేకుండా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు.అంతేకాకుండా ఈ ప్రాంతం జీఓ111 పరిధిలోకి వస్తుందని,అయినప్పటికీ నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా మైనింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని మండిపడ్డారు.ఇప్పటి వరకు క్రష్ చేసిన మెటల్ ద్వారా వచ్చిన కోట్ల రూపాయల ఆదాయాన్ని ప్రభుత్వం ఫైన్ రూపంలో రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా,ఈ భూమిని వెంటనే దళిత బిడ్డలకు కేటాయించాలని కూడా ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 05 నేటి శుభోదయ : బోధన్ పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు.బోధన్ లోని విజేత జూనియర్ కళాశాల,ఉషోదయ,విద్యా వికాస్ జూనియర్ కాలేజీలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉన్న తాగునీరు,టాయిలెట్స్ వంటి సౌకర్యాలను పరిశీలించారు.సీసీ కెమెరా నిఘాలో పరీక్షలు జరుగుతున్నాయా లేదా అని గమనించారు.పలు కేంద్రాలలో లోపాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.మాల్ ప్రాక్టీస్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బోధన్ పట్టణంలోని అన్ని పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి తనకు వివరాలు తెలియజేయాలని డీ.ఐ.ఈ.ఓ రవికుమార్ ను ఆదేశించారు.



గురువారం ఫస్టియర్ గణితం-1బి,జువాలజీ,హిస్టరీ సబ్జెక్టులకు సంబంధించిన పరీక్ష జరుగగా ఆయా కేంద్రాలలో పరీక్షలకు గైర్హాజర్ అయిన విద్యార్థుల సంఖ్య గురించి కలెక్టర్ ఆరా తీశారు.విజేత జూనియర్ కళాశాలలో మొత్తం 441 మందికి గాను 12మంది గైర్హాజర్ అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ స్వర్ణలత తెలిపారు.ఉషోదయ కాలేజీలోని సెంటర్ లో 358 మందికి గాను 21 మంది హాజరు కాలేదని చీఫ్ సూపరింటెండెంట్ అనిల్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు.అలాగే విద్యా వికాస్ జూనియర్ కాలేజీ లోని సెంటర్ లో 406 మంది విద్యార్థులకు 398మంది హాజరయ్యారని,8 మంది గైర్హాజర్ అయినట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రవీందర్ తెలిపారు.పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు కూడా సెల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తేకుండా,కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించాలని కలెక్టర్ సూచించారు.బాలికలను మహిళా సిబ్బంది తనిఖీ చేసే ప్రక్రియకు సహకారం అందించాలని ఏ.ఎన్.ఎం లకు సూచించారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## నార్సింగి సర్కిల్‌లో సేంద్రియ ఎరువు తయారీ కేంద్రం తనిఖీ



రాజేంద్రనగర్,మార్చి 5)నేటి శుభోదయ):నార్సింగిలో సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించి రైతులకు ఎరువులు అందించేందుకు కృషి చేయాలని శేర్లింగంపల్లి కమిషనర్ సృజన తెలిపారు. గురువారం నార్సింగి సర్కిల్--45 పరిధిలోని సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాన్ని సృజన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న పనితీరు,నిర్వహణ విధానాలను పరిశీలించి అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మార్చే ప్రక్రియను పరిశీలించిన ఆమె,కేంద్రంలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.నగర పరిశుభ్రతలో భాగంగా సేంద్రియ వ్యర్థాలను సక్రమంగా వినియోగించి ఎరువుగా తయారు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ బక్వాడే,డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి,డీఈ సంజయ్,ఏఈ సంతోష్‌తో పాటు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.అధికారులు కేంద్రం నిర్వహణపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు.



## మాజీ జడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి మరణం బాధాకరం

**- కొణిజర్ల మాజీ జడ్ పి టి సి దొండపాటి రమేష్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గా పనిచేసిన గోనెల విజయలక్ష్మి మరణ వార్త బాధాకరమని కొణిజర్ల మాజీ జడ్పిటిసి, అప్పటి సిపిఐ ఫ్లోర్ లీడర్, ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ తెలిపారు. గోనెల విజయలక్ష్మి మరణం పట్ల సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. కొణిజర్ల మండల అభివృద్ధికి జిల్లా పరిషత్ నుంచి, ప్రభుత్వం నుండి ప్రత్యేకమైన కృషిని గోనెల విజయలక్ష్మి అందించారని వారు పేర్కొన్నారు. అధికారులతో ప్రజా ప్రతినిధులతో సమన్వయంగా వ్యవహరించిన తీరు మరువలేనిది అని గుర్తు చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 05 నేటి శుభోదయ: మార్చ్ 8వ తేదీ ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ యువజన మంత్రిత్వ శాఖ,ఖేలో ఇండియా,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా,మేరా యువ భారత్ నిజామాబాద్ ఆధ్వర్యంలో జిల్లా క్రీడా శాఖ సహకారంతో మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహిస్తున్నాము.13 సంవత్సరాల లోపు బాలికలకు,13 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న యువతులకు,18 సంవత్సరాలు ఆపై వయసు గల మహిళలకు మూడు కేటగిరీలుగా విభజించి రన్నింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ఈ పోటీలో 100 మీటర్లు,200 మీటర్లు,400 మీటర్లుగా పరుగు పందెం పోటీలు ఉంటాయి.ఇవే కాకుండా మరికొన్ని ఆహ్లాదకరమైన ఆటలను మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించనున్నాము.ఈ పోటీలలో విజేతలకు మెడల్స్ బహూకరించడం జరుగుతుంది.నిజామాబాద్ జిల్లా పరిధిలోని మహిళలందరూ ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులే,కావున పెద్ద సంఖ్యలో మహిళలు ఈ పోటీలలో పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.పోటీలు మార్చి 8వ తేదీ ఉదయం 8 గంటలకు కలెక్టర్ గ్రౌండ్స్ లో ప్రారంభమవుతాయి.జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు సంస్థల మహిళా ఉద్యోగులు,విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో ఈ పోటీలలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నాము అనిమేరా యువ భారత్ నిజామాబాద్ కేంద్రం,జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ తెలిపారు.

# నేటి నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మార్చి 12న జిల్లా స్థాయిలో సర్పంచ్, కౌన్సిలర్ లకు వర్క్ షాప్ నిర్వహణ**

**ప్రతి కార్యాలయంలో పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లీయర్ చేయాలి**

**మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు



గ్రామ, పట్టణంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలుపై గురువారం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. మార్చి 6న ఉదయం 10 గంటలకు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుద్ధ్య నిర్వహణ, ఫైల్ క్లియరెన్స్ అంశాలపై ప్రాధాన్యత తో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని, పాత ఫర్నీచర్ తొలగించాలని, దీనిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని, ఉదయం డిఎల్ పిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమీషనర్ ఫీల్డ్ లెవల్ లో తనిఖీలు నిర్వహిస్తూ ఎక్కడా రోడ్డుపై చెత్త లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్డు సభ్యులు, సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, మేయర్ వంటి ప్రజాప్రతినిధులను పూర్తి స్థాయిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుద్ధ్యశీ పట్ల అత్యంత ప్రాధాన్యత కల్పించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి 12న జిల్లా స్థాయిలో సర్పంచ్, పట్టణాలలోని కౌన్సిలర్ లకు వర్క్ షాప్ నిర్వహిస్తున్నా మని, దీనికి ప్రతి ఒక్కరు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ముగిసే నాటికి ఖమ్మం జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేసేలా స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్లు పని చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల ఆధ్వర్యంలో జరిగే సన్నాహక కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సిగరెట్ల దందా..!

**గోల్డ్ ఫ్లేక్ లైట్స్ పేరుతో డూప్లికేట్ సిగరెట్ల విక్రయం**

**అసలు ప్యాకెట్లతో పోలిక... వినియోగదారులు గందరగోళం**

**అక్రమ దందాపై విచారణ చేపట్టాలని వినియోగదారుల డిమాండ్**

సంగారెడ్డి మార్చ్ 5 నేటి శుభోదయ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట, ప్రాంతాల్లో నకిలీ సిగరెట్లదందా జరుగుతున్నట్లు వినియోగదారుల నుంచి వస్తున్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ప్రముఖ ఐటీసీ సంస్థకు చెందిన గోల్డ్ ఫ్లేక్ లైట్స్ బ్రాండ్ పేరుతో డూప్లికేట్ సిగరెట్లుమార్కెట్‌లో విక్రయమవుతున్నట్లు సమాచారం. పట్టణంలోని పలు రిటైల్ దుకాణాల్లో ఈ నకిలీ ప్యాకెట్లు లభ్యమవుతున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. అసలు బ్రాండ్‌కు పోలికగా




ప్యాకింగ్ ఉండటంతో సాధారణ వినియోగదారులు సులభంగా మోసపోతున్న పరిస్థితి నెలకొంది.స్థానిక వ్యాపారులు, వినియోగదారుల వివరణ ప్రకారం అసలు, నకిలీ సిగరెట్ ప్యాకెట్లు బయటకు చూస్తే దాదాపుఒకేలా కనిపిస్తున్నాయి. ప్యాకింగ్ డిజైన్, హెచ్చరికల ముద్రణ, బ్రాండ్ లోగో కూడా సమానంగా ఉండటంతో తేడా గుర్తించడం కష్టమవుతోందని వారు తెలిపారు. మార్కెట్ ధర కంటే 30 నుంచి 40 శాతం వరకు తక్కువ ధరకు ఈ ప్యాకెట్లు సరఫరా అవుతున్నట్లు సమాచారం. అధికారిక డీలర్ల ద్వారా కాకుండా మధ్యవర్తుల ద్వారా ఈ సరుకు సరఫరా అవుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఆరోగ్యానికి ముప్పు... ప్రభుత్వానికి ఆదాయ నష్టం

నకిలీ సిగరెట్ల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల వినియోగదారుల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నియంత్రణలో లేని పొగాకు పదార్థాలు, ప్రమాదకర రసాయనాల వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.అదేవిధంగా నకిలీ సిగరెట్ల విక్రయం వల్ల ప్రభుత్వానికి జీఎస్టీతో పాటు ఇతర పన్నుల రూపంలో భారీ ఆదాయ నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆర్థిక వర్గాలు సూచిస్తున్నాయి. ఈ అక్రమ దందాపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే వినియోగదారులు అప్రమత్తంగా ఉండి అధికారిక డీలర్ల వద్ద నుంచే సిగరెట్లు కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు.

### లేబుల్‌లో సూక్ష్మ తేడాలు... గుర్తించడం కష్టం

అసలు గోల్డ్ ఫ్లేక్ లైట్స్ ప్యాకెట్‌పై గోల్డ్ రంగు స్పష్టంగా మెరుస్తూ ఉండగా, నకిలీ ప్యాకెట్లలో అది కొంత మసకబారినట్లుకనిపిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. కొన్ని ప్యాకెట్లలో ముద్రణ స్పష్టత లేకపోవడం, అక్షరాల రంగులో తేడా ఉండటం, ప్యాకెట్ నాణ్యత తక్కువగా ఉండటం వంటి లక్షణాలు గమనించవచ్చని పేర్కొంటున్నారు. అయితే ఇవి సూక్ష్మ తేడాలు కావడంతో సాధారణంగా గుర్తించడం కష్టమవుతోందని తెలిపారు.

# సికింద్రాబాద్ జోనల్ ఆఫీసులో ఏసీబీ దాడులు

**సికింద్రాబాద్ జోనల్ ఆఫీస్ లో సంతోష్ అకౌంట్స్ ఆఫీసర్ ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డారు**

**4వ తరగతి సహ ఉద్యోగి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 40 వైలు డిమాండు 35 వైలు తీసుకుంటూ ఏసీబికి చిక్కిన సంతోష్ కుమార్**

**ఏసీబీ దాడులతో ఉద్యోగులలో మార్పు వచ్చేనా చట్టంలో మార్పు తెచ్చేనా ?**

**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ లో తోటి ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఉన్నతాధికారులు**

**ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఎక్కువే లంచాలు మక్కువేనా ?**

**ఏసీబీ చట్టాల్లో మార్పు రావాలి అంటున్న బాధితులు**

హైదరాబాద్ మార్చ్ 5 (నేటి శుభోదయ) మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సికింద్రాబాద్ జోనల్ ఆఫీసులో అకౌంట్ ఆఫీసర్ సంతోష్ కుమార్ 4వ తరగతి సహ ఉద్యోగి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 40 వేయిలు డిమాండ్ చేసి 35 వేయిలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన లంచగొండి అధికారి సంతోష్ కుమార్. వివరాల్లోకి వెళితే 4వ తరగతి మద్దూరుగా సుమారు 30 నుంచి 35 ఏళ్లు సర్వీస్ చేసి రిటైర్మెంట్ అయిన వ్యక్తిని డబ్బులు డిమాండ్ చేసి తీసుకోవడం ఎంతవరకు సమంజసమని నాలుగో తరగతి ఉద్యోగులు అంటున్నారు. సహ ఉద్యోగులు అంటూ మానవత్వం లేకుండా నిరభ్యంగా కరాకండిగా ఈ ఫైలు చేయాలంటే నీవు నేను అడిగిన









డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ తెగేసి చెప్పడంతో నాలుగవ తరగతి మజ్దూర్ అయినటువంటి సహ ఉద్యోగి ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి చాక చక్యంగా 40 వేయిలు డిమాండ్ చేసి 35 వేయిలు తీసుకుంటున్న అకౌంట్ ఆఫీసర్ సంతోష్ కుమార్ ని ఏసీబీ దాడులలో రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగిందని ఏసీబీ ఉన్నతాధికారి ఎసిబి సిటీ రేంజ్ 2 గంగాధని శ్రీధర్ మీడియాకు తెలిపారు. ఏసీబీ అధికారి గంగాధని శ్రీధర్ మాట్లాడుతూ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ లంచం అడిగిన ఉద్యోగులపై మాకు ఫిర్యాదు చేయాలంటూ 1064 డయల్ చేసి మాకు ఫిర్యాదు చేసినట్లయితే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని, ప్రజలు ముందుకు రానంతవరకు అధికారులలో మార్పు రాదని ఫిర్యాదు చేసే ధైర్యం అందరిలో రావాలని అలా వచ్చిన రోజే మన రాష్ట్రం మన దేశం అవినీతి రహిత పాలన ప్రజలకు అందుతుందని ఆయన మీడియా ముఖంగా తెలిపారు. ఏసీబీ దాడులతో సికింద్రాబాద్ జోనల్ ఆఫీసులో ఒక అలజడి నెలకొన్నదని ఈ సందర్భంగా మీడియాతో బాధితుడైన నాలుగవ తరగతి ఉద్యోగి మీడియాకు తెలిపారు. ఒక సంతకము గతంలో ఒక అధికారి చేయనందుకు ఆ తప్పును సాకుగా చూసుకొని 40 వేయిలు అడిగారని అందులో 35 వేయిలు ఇస్తానని ఒప్పుకొని ఏసీబీని ఆశ్రయించి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగిందని ఆయన మీడియాకు తెలిపారు. లంచం అడిగిన అధికారిపై ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేసి పట్టించాలని సహ ఉద్యోగి లంచాలు ఇవ్వలేని స్థితిలో ఉన్న బాధితులకు ఒక సందేశంగా తెలిపారు. ఈ ఏసీబీ దాడుల కార్యక్రమంలో ఏసీబీ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.


## గూడూర్ గ్రామంలో పశు వైద్యశాలను నిర్మించండి

**పాలమూరు ఎంపీ డీకే.అరుణమ్మకు కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి వినతి**

**సానుకూలంగా స్పందించిన ఎంపీ, పశు వైద్యశాల నిర్మాణానికై రాష్ట్ర పశుసంవర్ధక శాఖకు ఆదేశం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి మార్చ్ 05: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం గూడూర్ గ్రామంలో పాడి సంపద సంరక్షణ లక్ష్యంగా గూడూర్ గ్రామంలో పశు వైద్యశాలను ఏర్పాటు చేసి డాక్టర్ని నియమించాలని పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ గారిని వేడిన కొత్తూరు మండల బిజెపి అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి. స్పందించిన అరుణమ్మ గారు గూడూర్ గ్రామంలో పశు వైద్యశాల ఏర్పాటు చేసి డాక్టర్ను నియమించాలని పశుసంవర్ధక శాఖ రాష్ట్ర సంచాలకులను ఆదేశించారు. ఈ సందర్భంగా గూడూర్, పరిసర గ్రామాల పాడి పశు సంరక్షణకు సహకరించిన పాలమూరు ఎంపీ డీకే.అరుణమ్మ గారికి అత్తపురం మహేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


Member of Parliament (Lok Sabha)
Mahabubnagar - Telangana
BJP National Vice President
Member: Standing Committee on External Affairs, Committee on the Empowerment of Women
Chairperson: Consultative Committee of the FCI for Telangana State

Dist : Mahabubnagar, Telangana - 509 001
Phone : 08542-241631
E-mail : dkarunaoffice@gmail.com
Permanent Address : Rd. No.56, Plot No.1176, Jubilee Hills, Hyderabad, Telangana - 500 033
E-mail : dk_aruna4.bharatsimha@zohomail.in

Lr.No.102/MP-MBNR/FEB/2026 Date: 28.02.2026

To
The Director,
Animal Husbandry Department,
Government of Telangana,
Hyderabad.

Sir,

Sub: Request for sanction of Veterinary Hospital and Posting of Veterinary Doctor at Gudur (V), Kothur (M) – Reg.

@@@

I am herewith forwarding the representation received from Sri Attapuram Mahendar Reddy, President, BJP Kothur Mandal, Ranga Reddy District. He has stated that there is no veterinary hospital in Gudur Village, Kothur Mandal and as a result, the villagers are compelled to travel to nearby places for animal treatment, causing considerable inconvenience and hardship. He has further requested for the allotment of a veterinary doctor to serve the needs of the local livestock farmers.

In view of the above, I request you to examine the matter and take necessary steps to sanction the construction of a new Veterinary Hospital building and allot a Veterinary Doctor to Gudur (V), Kothur (M) at the earliest, in the interest of the farming community and rural development.

With regards,

(D.K. ARUNA)

## శాంతి భద్రతల పరిరక్షణకు దోహదపడండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్న పట్టణ నూతన సీఐ సీతారాం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 05 : షాద్ నగర్ పట్టణంలో శాంతి పద్ధతుల పరిరక్షణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ప్రజారక్షణ దోహదపడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సిఐ సీతారాం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచిస్తూ.. ప్రజా రక్షణ విషయంలో ఎక్కడ అలసత్వం వహించకూడదని బాధితులకు తక్షణ పోలీసు సాయి మందే విధంగా విధుల్లో చురుకుగా పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఎమ్మెల్యే వెంటా డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు..

## 536మంది విద్యార్థులు గైర్ హాజరు....

# ఒకరి పై మాల్ ప్రాక్టీస్ కేసు

### పరీక్షలు ప్రశాంతం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 05 నేటి శుభోదయ : గురువారం మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో జిల్లాలో ఒక విద్యార్థి కాపీయింగ్ చేస్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు.మొదటి సంవత్సరం మ్యాథ్స్-1బి,జూవాలోజి,హిస్టరీ,ఒకేషనల్ పరీక్షలు ప్రశాంతంగా జరగగా 97శాతం విద్యార్థులు హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ తెలియజేశారు.కాగా డిచిపల్లి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఒక విద్యార్థి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మొత్తం 536 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయ్యారని తెలియజేశారు.మొత్తం 17,637 మంది విద్యార్థులకు గాను17,101 మంది హాజరయ్యారని తెలియజేశారు.జనరల్ లో మొత్తం14,825మంది విద్యార్థులకు గాను 14,458 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.ఒకేషనల్ లో 2,812 మంది విద్యార్థులకు గాను 2,643 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు.జిల్లాలో మొత్తం 58 పరీక్షా కేంద్రాలకు గాను 57 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు.గురువారం జిల్లా ఇంటర్ విద్య అధికారి 3 పరీక్ష కేంద్రాలు,పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు19,హై పవర్ కమిటీ 6,సిట్టింగ్,ఫ్లయింగ్ స్క్వాడ్ లు మొత్తం 29 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షించారని తెలియజేశారు.

## మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయలక్ష్మి మృతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయలక్ష్మి గురువారం తుది శ్వాస విడిచారు. ఆమె మరణ వార్త తెలిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు , మున్నూరు కాపు సంఘ నాయకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆమె మృతి చెందడం బాధాకరమని వారు తెలిపారు. ఆమె ప్రజలకు చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు ఆమెకు నివాళులు అర్పించారు. సానుభూతి వ్యక్తం చేసిన వారిలో ఆకుల గాంధీ, పొదిలి రవికుమార్, శెట్టి రంగారావు, కొత్త సీతారాములు, పసుపులేటి దేవేందర్, సూరంశెట్టి నాగభూషణ్, వేముల కృష్ణ ప్రసాద్, గోవిందు శ్రీనివాసరావు, గని శెట్టి నరసింహారావు, పగడాల మంజుల, పసుపులేటి లక్ష్మన్, తోట సృజన, గుంటుపల్లి శ్రీదేవి, యాసా రామారావు, సూరంశెట్టి భాస్కరరావు, శెట్టి కిషోర్, చేరుకూరి పూర్ణ, సముద్రాల శీను, మేకల రమణ తదితరులు ఉన్నారు.

## 8న అంతర్జాతీయ మహిళ దినోత్సవం ను జయప్రదం చేయండి




ఖమ్మం, నేటి శుభోదయ ::: టి ఎస్ పి ఆర్ టి యు జిల్లా కార్యాలయంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జరిగే కార్యక్రమాన్ని చర్చించడానికి మహిళా కమిటీ సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఆరోజు మహిళలకు పిఆర్టియు జిల్లా కార్యాలయంలో గేమ్స్ ను నిర్వహించి అనంతరం మహిళా సాధికారత అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజలి హాజరుకానున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు సుజాత , భారతి , రెహానా , మాధవి , సైదారాణి , స్నేహలత తదితరులు పాల్గొన్నారు .

## తెల్లవారుజామున కాటేదాన్ పారిశ్రామిక వాడ

# టింబర్ డిపోలో అగ్ని ప్రమాదం

### వరుస అగ్ని ప్రమాదాలతో భయాందోళనలో ప్రజలు.



రాజేంద్రనగర్,మార్చి 05(నేటి శుభోదయ): ఎండాకాలం ఇంకా మొదలుకాకముందే నగరంలో జరుగుతున్న వరుస అగ్ని ప్రమాదాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.తాజాగా గురువారం తెల్లవారుజామున మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి కాటేదాన్ పారిశ్రామిక వాడలో టింబర్ డిపోలో అగ్ని




ప్రమాదం జరిగింది.ఎన్ హెచ్ ఓ కాలనీలోని సుమిత్ టింబర్ డిపోలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.పెద్ద ఎత్తున మంటలు వ్యాపించి దట్టమైన పొగ అలముకుంది.అంతేకాకుండా పక్కనే ఉన్న ప్లైవుడ్ గోడౌన్ కి కూడా ఈ మంటలు వ్యాపించాయి.టింబర్ డిపోలో పెద్ద మొత్తంలో ఉన్న కలప మంటలకు ఆహుతయింది.స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు,అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలికి చేరుకున్నారు.మూడు ఫైర్ ఇంజన్లతో దాదాపు రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.గోదాంలో ఎవరు సిబ్బంది లేకపోవడంతో ఎలాంటి పనులు ఇష్టం జరగలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## విశ్వబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 05 నేటి శు భోదయ : గురువారం నిజామాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ లో విశ్వబ్రాహ్మణులు ప్రెస్ మీట్ నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హన్మండ్లు చారీ,రాష్ట్ర కోశాధికారీ టి.శ్రీనివాస్ చారీ,జిల్లా అధ్యక్షులు మారుపాక కిషన్ చారీ,జిల్లా ప్రధాన కార్యదర్శి సుద్దాల శ్రీనివాస్ చారీ లు మాట్లాడుతూ..ప్రభుత్వము మపై చిన్న చూపు చూపిస్తుందని,ఇకనైనా ప్రభుత్వము విశ్వబ్రాహ్మణులకు ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న సందర్భంగా,ఆ సమావేశాల్లో విశ్వబ్రాహ్మణులకు రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.అలాగే విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ పాలక మండలి ఏర్పాటు చేయాలని,విశ్వబ్రాహ్మణ వృత్తి కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాము.స్వర్ణకారులపై పోలీసుల దాడులను అరికట్టాలని,జి.ఓ.272ను సవరించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని,అటవీ శాఖ దాడులను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# బత్తాయి-నిమ్మ తోటలకు కొత్త వ్యాధుల ముప్పు

## రైతులకు డాక్టర్ ఆర్ఎస్ఎస్ ప్రత్యేక '10 రోజుల ప్రోటోకాల్' సూచనలు



అనంతపురం, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బత్తాయి, నిమ్మ తోటలను పలు ప్రమాదకర వ్యాధులు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇటీవల క్షేత్ర స్థాయిలో జరిగిన పరిశీలనల్లో పొలుసు పురుగు (స్కేల్ ఇన్సక్ట్), బంక తెగులు (గుమ్మోసిస్), వేరు కుళ్ళు (ఫసరిమ్ డ్రై రూట్ రోటీ), పల్లాకు (క్లోరోసిస్) వంటి వ్యాధులు విస్తరిస్తున్నట్లు గుర్తించారు. ఈ వ్యాధుల ప్రభావంతో పండ్ల తోటలు నెమ్మదిగా ఎండిపోతూ రైతులకు భారీ నష్టం కలిగిస్తున్నాయని నిపుణులు తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్ రైతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "10 రోజుల వ్యాధి నియంత్రణ ప్రోటోకాల్"ను అమలు చేయాలని సూచించారు.



### వ్యాధి సోకిన మొక్కల్లో కనిపించే ప్రధాన లక్షణాలు

వ్యాధి ప్రారంభ దశలోనే గుర్తిస్తే తోటలను కాపాడుకోవడం సులభమని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మొక్కల్లో కనిపించే లక్షణాలు ఇవి:

మొక్క గుబురులోని ఆకులు కిందకు వాలిపోవడం, మొక్క అందవిహీనంగా కనిపించడం

నీరు పోసిన తర్వాత కూడా మొక్క వాడిపోయినట్లుగా ఉండటం



భూమికి సమీపంలోని ప్రధాన కాండంలో చీలికలు ఏర్పడటం

కాండంపై నూనె పూసినట్లుగా కనిపించడం లేదా బంక కారడం

మొక్క గుబురులో ఒక వైపు కొమ్మలు పూర్తిగా ఎండిపోవడం

మొత్తం గుబురు పలుచగా మారి కొమ్మలు బయటకు కనిపించడం

వ్యాధి నియంత్రణకు 10 రోజుల ప్రత్యేక ప్రోటోకాల్

మొదటి రోజు -- కాండం మరియు కొమ్మలపై పిచికారీ

వ్యాధి సోకిన లేదా అనుమానం ఉన్న మొక్కల ప్రధాన కాండం మరియు కొమ్మలపై ప్రత్యేక మందుల మిశ్రమాన్ని బ్యాటరీ స్ప్రేయర్‌తో పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి.

మూడవ రోజు -- పాడైన కొమ్మల తొలగింపు

వ్యాధి సోకిన కొమ్మలను ఒక అడుగు లోపలికి కత్తిరించి తొలగించాలి. కాండంపై బంక కారుతున్న ప్రదేశాలను శుభ్రపరిచి రక్షణ పేస్ట్ రాయాలి. అదే రోజు మొక్క పాదులో ప్రత్యేక మందుల మిశ్రమాన్ని నీటితో కలిపి పోయాలి.

ఐదవ రోజు -- తోట మొత్తం పిచికారీ

మొక్కల గుబురు, కాయలు మరియు పిందెలపై వ్యాధి నిరోధక మందులతో తోట మొత్తం పిచికారీ చేయాలి.

పదవ రోజు -- మొక్క పాదులో మళ్లీ చికిత్స

మొక్క పాదులో మరోసారి మందుల మిశ్రమాన్ని నీటితో కలిపి పోయడం ద్వారా మొక్కలకు శక్తి అందించి వ్యాధి ప్రభావాన్ని తగ్గించవచ్చు.

రైతులు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు

తోటలో ఎండిపోయిన లేదా వ్యాధి సోకిన మొక్కలు, కొమ్మలు వెంటనే తొలగించి కాల్చివేయాలి.




తోటలోకి అడవి జంతువులు రాకుండా కంచెలు ఏర్పాటు చేయాలి.

మొక్కల గుబురులో జిగురు అట్టలు ఏర్పాటు చేయాలి.

మొక్క ప్రధాన కాండానికి రెండు నుంచి మూడు అడుగుల ఎత్తు వరకు బోర్డో మిశ్రమం పూత వేయాలి.

నీరు పోసేటప్పుడు కాండానికి నేరుగా తగలకుండా డబుల్ రింగ్ పద్ధతిలో ఇవ్వాలి.



తోటను తరచూ పరిశీలిస్తూ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే చర్యలు తీసుకోవాలి.

త్వరిత చికిత్సతో తోటలను కాపాడుకోవచ్చు


క్షేత్ర పరిశోధనల ప్రకారం వ్యాధి సోకిన మొక్కలకు మొదటి, ఐదవ మరియు పదవ రోజుల్లో సరైన చికిత్స అందిస్తే మొక్కలు త్వరగా కోలుకునే అవకాశముందని నిపుణులు వెల్లడించారు. రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే తోటల ఉత్పత్తి మరియు దిగుబడి మెరుగు పడుతుందని డాక్టర్ ఆర్ఎస్ఎస్ తెలియజేశారు.

# ఏసీ గదుల్లో అధికారులు, అనాథల్లా పేదలు

### 27 ఎకరాలు కాపాడామంటున్న కలెక్టర్ కబ్జాదారులకు కట్టబెట్టింది ఎంత?
### రియల్ ఎస్టేట్ మాఫియా కోసమే పేదల ఇళ్ల కూల్చివేత
### ప్రభుత్వం ప్రకటించిన 15 రోజుల గడువు అంతా పొలిటికల్ డ్రామాయే
### ఏ చేతులతో గెంటేశారో, అదే జాగలో పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి
### ఖమ్మంలో మీడియాతో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: నిరుపేదలను దయాదాక్షిణ్యం లేకుండా బయటకు గెంటివేసి, కనీస ప్రాథమిక వసతులు లేని



అంబేద్కర్ భవన్‌లో అనాథల్లా వదిలేశారని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, నాయకులు ఏసీ గదుల్లో ప్రశాంతంగా కూర్చుంటే, నిరాశ్రయులైన పేదల ఉసురు తగులుతుందని వారు హెచ్చరించారు. గురువారం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సంయుక్తంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, బడా బాబులకు కొమ్ముకాస్తున్న అధికారుల ద్వంద్వ వైఖరిని వారు తీవ్రంగా ఎండగట్టారు.

### రియల్ ఎస్టేట్ మాఫియా కోసమే కూల్చివేతలు

పదేళ్లుగా అక్కడ నివసిస్తున్న పేదలను చూసీ చూడనట్లు వదిలేసిన యంత్రాంగం, ఉన్నపళంగా వందలాది మంది పోలీసులతో, జేసీబీలతో అర్ధరాత్రి దాడులకు తెగబడటం వెనుక భారీ రియల్ ఎస్టేట్ మాఫియా హస్తం ఉందని బీజేపీ నేతలు ఆరోపించారు. కొత్త కలెక్టరేట్ సమీపంలో ఉండటం వల్లే ఆ భూమి విలువ వందల కోట్లకు చేరిందని, ఆ కుబేరుల కోసమే పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు పంపారని విమర్శించారు. బడా బాబుల ఫామ్ హౌస్‌లు, అక్రమ భవనాలకు ముందుగా నోటీసులు ఇచ్చి వారు కోర్టు స్టేలు తెచ్చుకునేదాకా వేచి చూసే అధికారులు, పేదల గుడిసెల విషయంలో మాత్రం కనీస సమయం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ చెబుతున్న 'ఇందిరమ్మ రాజ్యమా' లేక పేదల పొట్టకొట్టే 'బుల్డోజర్ రాజ్యమా' అని నిలదీశారు.

### భూదాన భూముల లెక్కలేవి కలెక్టర్ గారూ?

అనంతరం భూదాన భూముల లెక్కలపై అధికారుల తీరును బీజేపీ నేతలు తూర్పారబట్టారు. 1957 కాసరా పహాణీ ప్రకారం 57 ఎకరాలు ఉన్న సువిశాలమైన భూదాన భూమి ఇప్పుడు కేవలం 27 ఎకరాలకు ఎలా తగ్గిపోయిందని ప్రశ్నించారు. గతం నుంచి నేటి వరకు కొందరు పాలకులకు ఈ భూములను ధారాదత్తం చేశారని మండిపడ్డారు. సుమారు 250 కోట్ల విలువైన భూమిని కాపాడామని చెబుతున్న జిల్లా కలెక్టర్, చివరకు 27 ఎకరాలు మాత్రమే మిగిలిందని చెప్పడం వెనుక ఉన్న మతలబు ఏమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ పూర్తిగా కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం నగర పరిధిలోని 8వ డివిజన్‌లో పట్టణ ప్రకృతి వనాలను బడా బాబులు ఆక్రమించుకొని దర్జాగా భవనాలు నిర్మిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు.

### ప్రభుత్వం ఆడుతున్నది పొలిటికల్ డ్రామా

బాధితుల ఆగ్రహాన్ని, ప్రతిపక్షాల ఒత్తిడిని దారి మళ్లించేందుకే ప్రభుత్వం పొలిటికల్ మైండ్ గేమ్ ఆడుతోందని నేతలు విమర్శించారు. మార్చి 15 నాటికి స్థలాలు, ఐదు లక్షల రూపాయలు ఇస్తామంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు కేవలం 'డెడ్ లైన్ డ్రామా' అని కొట్టిపారేశారు. అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న పేదల ఆర్థిక నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారని నిలదీశారు. పేదల నుంచి ముప్పై వేల నుంచి ఎనిమిది లక్షల రూపాయల వరకు వసూలు చేసిన దళారుల వెనుక ఉన్న అధికార పార్టీ పెద్దలను బహిర్గతం చేసి, వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని కోరారు. అలాగే అక్రమ కట్టడాలైతే అప్పట్లో కరెంటు, నల్లా కనెక్షన్లు ఇచ్చిన అధికారులపై సస్పెన్షన్ వేటు ఎందుకు వేయలేదని లాజికల్ గా ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్, రెవెన్యూ విభాగాలు పూర్తిగా వైఫల్యం చెందాయా లేక పాలకుల కనుసన్నల్లోనే ఈ దందా నడిచిందా అని అనుమానాలు వ్యక్తం చేశారు.

### అదే జాగలో పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న భూకబ్జాదారుల పాత్రపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని సవాల్ విసిరారు. అభాగ్యులైన పేదల ఇళ్లను కూల్చిన ఈ దారుణ ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, సీఎం రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ చేతులతో అయితే అమాయక ప్రజలను నిర్దాక్షిణ్యంగా బయటికి గెంటివేశారో.. మరల అదే భూదాన ప్రాంతంలో నిరుపేదలందరికీ వంద గజాల చొప్పున స్థలాలు ఏర్పాటుచేసి పక్కా భవనాలు నిర్మించి ఇవ్వాలని స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇచ్చే వరకు, నిధుల కేటాయింపుపై స్పష్టమైన జీవో వచ్చే వరకు బీజేపీ ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు మందడపు సుబ్బారావు, రవిరాథోడ్, నకిరేకంటి వీరభద్రం, నెల్లూరి బెనర్జీ, శాసనాల సాయిరాం, మణికంఠ, వాకదాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## దోమల నివారణకు చర్యలేవి..?

### పలు గ్రామాలలో జనంపై దోమల దండయాత్ర




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 05 : కొత్తూరు మండలం మరియు నందిగామ మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలో దోమల సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. గ్రామంలో కాలువలు శుభ్రం చేయకపోవడం, మురికి నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారూ . సాయంత్రం అయ్యేసరికి గ్రామంలో దోమల దండయాత్ర మొదలవుతుండడంతో చిన్నపిల్లలు, వృద్ధులు నిద్రపోవడానికే ఇబ్బంది పడుతున్నారు. గ్రామ సభలో దోమల నియంత్రణపై చర్చ జరిగినప్పటికీ, ఇప్పటివరకు గ్రామపంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫాగింగ్ చేయడం, బ్లీచింగ్ పొడి చల్లడం వంటి చర్యలు చేపట్టకపోవడంతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో ఫాగింగ్ నిర్వహించి, మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దోమల నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి ఆశీర్వాదం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. తన నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు మండలాల్లో జరిగిన వివాహ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను కానుకగా అందించి, వారు "నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలి" అని దీవించారు. కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ విజయరామ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బోనగిరి వెంకటేశ్వరరావు కుమారుని వివాహ వేడుకకు మంత్రి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మం నగరంలో ఖానాపురంలోని మొగిలి పాపిరెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఇంటూరి పుల్లయ్య కుమారుని పెళ్లికి, ఖమ్మం బైపాస్ రోడ్డులోని





వాసిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఎంపీటీ చిప్పా శివ కుమార్తె వివాహానికి హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు అందజేశారు. రెడ్డిపల్లి (ఏదులాపురం) లోని ఏఆర్ గార్డెన్స్‌లో జరిగిన మద్దినేని అశోకరావు కుమారుని వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు పట్టువస్త్రాలు బహూకరించారు. ఏన్కూరు, తల్లాడలో ఏన్కూరు మండలం నాచారంలో ముక్తి వెంకటేశ్వర్లు కుమారుని వివాహానికి, తల్లాడ మండలం కుర్నవల్లిలో అయిలూరి శ్రీనివాసరెడ్డి కుమారుని వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను దీవించారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# శీర్షిక: మంజుల అనే నేను

(నేటి శుభోదయ):
అంశం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం
గాయాల్ని గుండెల్లో దాచుకుని
గర్వంగా నవ్వడం నేర్చుకున్నాను!
పడిపోతూ కూడా నిలబడటం నేర్చుకున్నాను!
నిశ్శబ్దంగా కనిపించినా
నిర్ణయాల్లో గర్జించే శక్తిని నేను!
నేను మహిళను మాత్రమే కాదు
మార్పుకు మొదటి అడుగు నేను!
నన్ను ఆపాలని ప్రయత్నించిన చేతులు
ఇప్పుడు నా విజయానికి చప్పట్లు కొడుతున్నాయి!
నన్ను ఆపాలని వచ్చిన చీకట్లు
ఇప్పుడు నా వెలుగుకే దారి చూపించాయి!
కన్నీరు పొంగిన ప్రతి క్షణం
నా గుండెల్లో విప్లవం మేల్కొంటుంది!
నన్ను ఆపాలని వచ్చిన ప్రతి మాట
ఇప్పుడు నా విజయ గీతంగా మారుతోంది!
నేను వంటింటి పొగ కాదు
నిరాశలో ఉన్న మహిళా హృదయాలకు ఆశ నింపి
వెలుగుజ్యోతిని వెలిగించాను!
నన్ను అబల అని అన్న వారందరికీ
సహనాన్ని ఆయుధంగా మార్చుకొని
నాయకురాలిగా దారులు చూపించాను!
ఇల్లు నుంచి దేశం వరకు
ప్రతి రంగంలో వెలుగునిచ్చే
ప్రతి మగువకు నా హృదయపూర్వక వందనాలు తెలుపుతూ...
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

**శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం**
**చరవాణి 9347042218**



## 99 రోజుల కార్యాచరణ పై ప్రత్యేక సమావేశం




అశ్వారావుపేట మార్చి 5 ( నేటి శుభోదయం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా తెలంగాణా ప్రభుత్వము మునిసిపాలిటీ లలో చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై గురువారం చైర్ పర్సన్ జూపల్లి శశికళ అధ్యక్షతన కౌన్సిలర్ల ప్ర త్యే క సమావేశం జరిగినదిఈ సమావే శములో మున్సిపల్ కమీషనర్ బి. నాగరాజు మాట్లాడుతూ 99 రోజు ల ప్రణాళిక లో భాగంగా మార్చ్ 6 నుండి ఈనెల15 వరకు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిం చడంజరుగుతుందనిసూచించారు 10 రోజుల పాటు నిర్వహించే పరి శుభ్రత కార్యక్రమాలలో ప్రధానంగా ఇంటింటికీ వెళ్లి తడి పొడి చెత్త సేక రణ, మురికి కాలువల పూడికతీత తో పాటు, పలు కార్యక్రమములు నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయనున్నట్లు కమీషనర్ తెలిపారుఅందుకు ప్రజలను అభివృద్ధి కార్యక్రమాలలో భా గస్వాములను చేసి చైతన్యం నిం పాలని కౌన్సిలర్లకు సూచించారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబుతో పాటు మున్సిపాలిటీ కౌన్సిలర్లు కార్యా లయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజామాబాదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలీస్ కమీషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 05 నేటి శుభోదయ : గురువారం నిజామాబాదు పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కచ్చియాన్ మసీద్‌లో మజీద్ కమిటీ అధ్యక్షుడు యాసిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.మేహిమాన్ హజ్జి నిర్వహించిన దువాలో సీపీ పాల్గొని, అనంతరం ఉపవాస విరమణ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రంజాన్ మాసం విశిష్టతను విశ్లేషణాత్మకంగా వివరించారు. రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా,మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని అన్నారు.ఉపవాసం ద్వారా నియమం,సహనం,క్రమశిక్షణ పెంపొందుతాయని,పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.దానధర్మాలు, సహనశీలత,సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింత ఆవిష్కృతమవుతాయని చెప్పారు.అల్లా కృపతో సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం,సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి నిజామాబాదుకు జిల్లా,రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.సి.పి,నిజామాబాదు డివిజన్ ఇంచార్జి మస్తాన్ అలీ,ట్రాఫిక్ సి.ఐ ప్రసాద్,వన్ టౌన్ ఎస్.హెచ్.ఓ రఘుపతి,కచ్చియాన్ మస్జిద్ ప్రెసిడెంట్ యాసీన్,వైస్ ప్రెసిడెంట్ ఆఫీస్,సెక్రెటరీ ఇస్మాయిల్,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.సీపీ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## బోధన్ పోలీస్ స్టేషన్ లో ఆర్టీసీ, ప్రైవేట్ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి,వినికిడి పరీక్షలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 05 నేటి శుభోదయ : రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " అరైవ్--అలైవ్" కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ పోలీస్ స్టేషన్ లో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.లయన్స్ క్లబ్ బోధన్ వారి సహకారంతో అంబులెన్స్,ఆర్టీసీ,స్కూల్ బస్సు,ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా కంటి,చెవి వైద్య పరీక్షలు నిర్వహించారు.కంటి వైద్య నిపుణురాలు డా.బెనిట జాన్,ఆడియాలజిస్ట్ డా.బిపిన్ డ్రైవర్లకు పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. డ్రైవర్లు రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి కంటి చూపు,వినికిడి సరిగా ఉండటం ఎంతో అవసరమని తెలిపారు.డ్రైవర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రమాదాల నివారణకు,పోలీసులకు సహకరించాలని సూచించారు.సుమారు 100 మంది డ్రైవర్లు ఈ వైద్య పరీక్షల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్,లయన్స్ క్లబ్ ప్రతినిధి భక్తేశ్వర్ రావు,విద్యావికాస్ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆరోగ్య కార్యక్రమాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 05 నేటి శుభోదయ : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 99 రోజుల ఆరోగ్య కార్యక్రమాల ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ తన ఛాంబర్ లో జరిగిన జిల్లా ఉప వైద్యాధికారులు,ప్రోగ్రాం అధికారుల సమావేశంలో తెలియజేశారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా 1)మాతా శిశు మరణాలతో పాటు నెలలోపు శిశువుల మరణాల సంఖ్యను తగ్గించడం. 2) ప్రత్యేక వైద్య నిపుణులైన,గుండె సంబంధ వ్యాధులు,మధుమేహమ్,చాతి వైద్య నిపుణులు,క్యాన్సర్ రోగుల కోసం అంకాలజిస్ట్,కంటి వైద్య నిపుణులు,చర్మ వ్యాధి నిపుణులు,మానసిక వ్యాధి నిపుణులు తో పాటు స్త్రీ వైద్య నిపుణులు,ఆర్థోపెడిక్ వైద్య సేవలు,దంత వైద్య సేవలు అందించబడతాయని అన్నారు.ఈ స్పెషాలిటీ వైద్య నిపుణులు జిల్లాలోని 38 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు ఉచిత వైద్య ఆరోగ్య సేవలు అందిస్తారని అన్నారు. 3) సర్వైకల్ క్యాన్సర్ రాకుండా ముశీదు జాగ్రత్తలో భాగంగా 14 సంవత్సరాల వయస్సు కిశోర బాలికలకు హెచ్ పి వి టీకాలను



మార్చి 8వ తేదీ నాడు మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించబడుతుందన్నారు. 4) జిల్లాలో 30 సంవత్సరాలు పైబడిన అందరికీ జీవన శైలి వ్యాధులైన గుండె జబ్బులు,మధుమేహమ్,క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ముందస్తుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. 5) ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ సర్వీసెస్ నియమ నిబంధనలకు అనుగుణంగా లోటుపాట్లను సవరించుకుంటూ,అనుభవంతో కూడిన నాణ్యమైన వైద్య ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మరమ్మతులు,పనికిరాని చెత్త నివారణ చర్యలను చేపట్టాలని అన్నారు. 6) ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన,ఆరోగ్య కేంద్రాల స్థిర,చర ఆస్తుల నిర్వహణ చేపట్టాలన్నారు.ముఖ్యంగా నూతనంగా నిర్మించబోయే ఆరోగ్య ఉపకేంద్రాల కోసం అవసరమైన ల్యాండ్ ను గుర్తించాలన్నారు. 7) మానసిక ఒత్తిడి అనేక రుగ్మతలకు,వ్యాధులకు కారణం అవుతున్నందున ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడినీ వివిధ జీవనశైలి మార్పులతో తగ్గించుకోవాల న్నారు.అదేవిధంగా అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ద్వారా అందిస్తున్న ఆరోగ్య సేవలను ఆన్లైన్లో నమోదు చేసి డిజిటల్ రిపోర్టింగ్ చేయాలన్నారు. 8) జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఈ 99 రోజుల కార్యక్రమాల్లో ఏప్రిల్ ఆరవ తేదీ నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆరోగ్య వారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఇందులో భాగంగా ఆరవ తేదీన ఆహార పదార్థాల నాణ్యత,సరియైన పోషకాహారాన్ని తీసుకునేలా ఈట్ రైట్ పై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు.ఏప్రిల్ ఏడవ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన వైద్యులకు వైద్య సిబ్బందికి బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందన్నారు.ఏప్రిల్ 8వ తేదీన హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన,నిర్ధారణ పరీక్షల శిబిరాలని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఏప్రిల్ 9వ తేదీన మహిళలు, తల్లుల సంరక్షణపై కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఏప్రిల్ 10వ తేదీన హోమియోపతి,ఆయుష్ వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.ఏప్రిల్ 11వ తేదీన ఔషధ నియంత్రణ, రెగ్యులేటరీని బలోపేతం చేయడం పై కార్యక్రమం ఉంటుందన్నారు. హెచ్ పి వి టీకాల పంపిణీ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం,ఆరోగ్య సేవలు అన్నింటిని డిజిటల్ రిపోర్టింగ్ చేయడం,సెల్ఫ్ హెల్ప్ గ్రూపులోని మహిళలందరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు.

### టెలి మానస్ కరపత్రాల ఆవిష్కరణ

మానసిక ఒత్తిడిలో ఉంటూ పరీక్షలు అంటే భయపడుతూ ఇతర మానసిక సమస్యలతో బాధపడే విద్యార్థులు యువకులు అందరినీ దృష్టిలో ఉంచుకొని మానసిక నిపుణుల ద్వారా ఉచిత కౌన్సిలింగ్ కొరకు టెలి మానస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని,ముఖ్యంగా విద్యార్థులకు ఎటువంటి మానసిక సమస్యలున్న 14416 అనే టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించి ఉచిత కౌన్సిలింగ్ పొందవచ్చని అన్నారు.ఈ టెలి మానస స్టిక్కర్లను జిల్లాలోని అన్ని పాఠశాలల్లో,అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో,ఆరోగ్య ఉప కేంద్రాల్లో అతికించాలని,విస్తృతంగా అవగాహన కలిగించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్,పాలనాధికారి సుమంత్ కుమార్,ఉపవైద్యాధికారులు డాక్టర్ రవీందర్,డాక్టర్ సమత,డాక్టర్ అశ్విని,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్వేత,డాక్టర్ వెంకన్న,డాక్టర్ సుప్రియ డాక్టర్ వెంకటేష్ ,డాక్టర్ శిఖరా,డాక్టర్ దివ్య,డాక్టర్ చైతన్య,డాక్టర్ అవంతి,డాక్టర్ రాకేష్,డాక్టర్ శ్రావ్య,డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,డిపిఓ విశాల,డి డి ఎం లు నారాయణ,పృథ్వి,క్వాలిటీ మేనేజర్ రాము,పీఎంఓ రూప,ఫార్మసీ అధికారి నారాయణ,ఎన్ హెచ్ ఎం అకౌంట్స్ అధికారి సందీప్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ క్రషర్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి:ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.

## పేదలకు వర్తించిన 111జీవో పొంగులేటి కంపెనీకి ఎందుకు వర్తించదు:పట్లోళ్ల కార్తిక్ రెడ్డి.



రాజేంద్రనగర్,మార్చి05(నేటి శుభోదయ):నిరుపేదలకు వర్తించిన 111 జీవో పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీకి ఎందుకు వర్తించదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్




పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆరోపించారు.గురువారం రాజేంద్రనగర్ పరిధి కొత్వాల్ గూడ గ్రామ సమీపంలో క్రషర్ ను సందర్శించిన బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,ఎమ్మెల్సీ దాసోజి శ్రావణ్,కార్తీక్ రెడ్డిలు కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..కొత్వాల్ గూడ లోని క్రషర్ మిషన్ తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రక్క రేవంత్ రెడ్డి దోచుక తింటున్నాడు మరో ప్రక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దోచుక తింటున్నారని వీరిద్దరూ కలిసి దుర్మార్గమైన మైనింగ్ వ్యాపారం చేపడుతున్నారని అన్నారు.ఈ ప్రాంతంలో శబ్ద కాలుష్యంతో పాటు పర్యావరణ కాలుష్యం.భారీ ఎత్తుగా ఏర్పడుతున్నాయని అన్నారు.ఓఆర్ ఆర్ రోడ్డుకు అతి సమీపంలో క్రషర్ కు ఎలా అనుమతులు ఇస్తారని అన్నారు.మైనింగ్ ద్వారా సొమ్మును దోచుకుంటున్నారు.ప్రజల సొమ్మును ఇష్టం వచ్చినట్టుగా గద్దె మీద ఉన్నామని మైనింగ్ వ్యాపారం నడిపిస్తున్నారు.వీరికి తగిన బుద్ధి చెబుతామని సూచించారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కావచ్చు



రేవంత్ రెడ్డి కావచ్చు వీరు అడుగున దోపిడీ చేస్తున్నారని ప్రశ్నించారు.చట్టాన్ని గౌరవించకుండా చట్టాన్ని నడిపిస్తున్నారని అన్నారుతెలంగాణ ప్రజలే గమనించాలని సూచించారు.గ్రామాలలో సొంత గృహ నిర్మాణానికి ఇసుకను వాగులలో నుంచి తీసుకొని వస్తే వారిపై కేసులు వేసి జైల్లో పెడుతున్నారు.టాక్టర్లను సీజ్ చేస్తున్నారు.దేవాలయ నిర్మాణ కోసం ఇసుక తెస్తే కూడా వాటిపై చర్యలు తీసుకుంటున్నారు.హైదరాబాద్ కూతబెట్టు దూరంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ సమీపంలో ఓఆర్ఆర్ రోడ్డు దగ్గర టన్నులకొద్దీ క్రెషర్ చేస్తున్నారు.కుటుంబ సభ్యులు మొత్తం కలిసి ఈ దందా చేసినారు.ఎందుకు ఇప్పటి వరకు పంచాయతీ సెక్రెటరీ ఆపలేరు,శంషాబాద్ మండల తహసిల్దార్ రవీందర్ దత్తు దీనిపై చర్యలు ఎందుకు తీసుకోలేరు.శంషాబాద్ మండలంలోని 111 ఉండడం వలన అక్రమ నిర్మాణాలకు ఎలాంటి పర్మిషన్ లేదని,ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.కానీ ఈ క్రషర్ మిషన్ అధికారులకు కనబడడం లేదని సూటిగా ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ కొన్నమోల శ్రీనివాస్,మోహన్ రావు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,జయసింహ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 05 నేటి శుభోదయ : తప్పని పరిస్థితుల్లో ఎంచుకున్న ఈ సెక్స్ వృత్తిని ఈ తరంతో వదిలి భవిష్యత్ తరాలకు పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,జిల్లా సంక్షేమ అధికారిని డి.పద్మ అనిల్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సి.పి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.పోలీస్ శాఖ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల కోసం వారి జాగ్రత్త కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని వారు చెప్పారు...నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో గల స్నేహ సొసైటీ పర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,జిల్లా సంక్షేమ అధికారి డి.పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని



ఉద్దేశించి వారు మాట్లాడుతూ....తప్పని పరిస్థితుల్లో ఈ వృత్తిని ఎంచుకోనీ తమ కుటుంబాన్ని పోషించుకోవడం జరుగుతుందని తెలిపారు.కానీ ఇదే వృత్తిపై ఆధారపడి జీవనం పూర్తిగా కొనసాగించరాదని సూచించారు.ఈ వృత్తి మీ తరం వరకే ఆగిపోవాలని తెలిపారు.తమ పిల్లలు కూడా ఈ వృత్తిని ఎంచుకొని వారి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులుగా మీపై ఎక్కువగా ఉంటుందని అన్నారు.అలాగే సెక్స్ వర్కర్లకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయన్నారు.మీ హక్కుల కోసం పోలీస్ శాఖ,షీ టీమ్ అందుబాటులో ఉందని తెలిపారు.తమ వద్దకు వచ్చే వారు డ్రగ్స్ గంజాయి ఇతరత్రా మత్తు పదార్థాలు వాడి రావడం జరుగుతుందని అటువంటి సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అలాగే కొంతమంది తమ వద్దకు వచ్చే వారి పట్ల దౌర్జన్యాలకి హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పాల్పడుతూ ఉండడం జరుగుతుందని,అలాంటి దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.సిద్దయ్య,జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు ఏ.పురుషోత్తం,మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఏ.వికాస్,డిపిఎం సుధాకర్,సిపిఓ మొయిజ్ అహ్మద్,సఖి సెంటర్ అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ,స్నేహ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యులు,తాటి వీరేశం గుప్తా,ప్రాజెక్ట్ ఆఫీసర్ వయోజన విద్య వెంకటేశ్వరరావు తదితరులు స్నేహ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ శివ,ఎస్ ఎస్ కె మేనేజర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విశేష సేవలు అందించిన సిబ్బందిని,పీర్ ఎడ్యుకేటర్లను,ఆఫీస్ సిబ్బందిని,మహిళా సెక్స్ వర్కర్లను సన్మానించడం జరిగింది.

# ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే లో మెరుగైన ఫలితాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మార్చి 05:- స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే లో గత ఏడాది వచ్చిన ర్యాంక్ కంటే ఈసారి మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో స్వచ్ఛ సర్వేక్షణ్ మార్గదర్శకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ లో నిర్దేశించిన 10 ఇండికేటర్ లలో భాగంగా విజిబుల్ క్లీన్లినెస్, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్, పారిశుధ్య సౌకర్యాలు (ూాఎవంంశ ఖఅఝఅశీఅ), వాటర్ మేనేజ్మెంట్, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలను వంద శాతం సాధించాలని ప కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. పట్టణాలు, కర్నూలు నగరం లో శానిటేషన్ ను మరింత మెరుగుపరుచాలన్నారు. ప్రతి దుకాణం వద్ద తడి మరియు పొడి చెత్త కోసం రెండు వేర్వేరు డబ్బాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరిగేలా చూడాలన్నారు. ఫుట్‌పాత్ మరమ్మతులు, పట్టణ సుందరీకరణ పనులలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం చెత్త సేకరణలో ప్రజలే కీలకం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### 489 మైక్రో పాకెట్ల పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు



కర్నూలు ప్రతినిధి మార్చి 05: నగరంలో వంద శాతం చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రజలు సైతం బాధ్యతగా తమ వంతు సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు.గురువారం ఆయన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, ఇంటింటి చెత్త సేకరణ, వాహనాల జీపీఎస్ ట్రాకింగ్, మరమ్మత్తుల అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని గార్బేజ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నామని, ఇందులో ప్రజల సహకారం ఎంతో కీలకమన్నారు. చెత్త సేకరణలో ఎలాంటి లోపం లేకుండా పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షణ బాధ్యతలో ప్రజలు సైతం భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని 489 మైక్రో ప్యాకెట్లు ఉండగా, తొలిదశగా 387 మైక్రో పాకెట్ల పరిధిలో గోడలపై పెయింటింగ్ రూపంలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు రాయించే ప్రక్రియ పూర్తైందన్నారు. ప్రతి మైక్రో ప్యాకెట్ పరిధిలో ఒకచోట 5ఐ3 సైజులో సంబంధిత ఏరియా శానిటేషన్ వర్కర్, సెక్రటరీ, ఇన్‌స్పెక్టర్ వివరాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వాటిని ప్రజలు తమ ఫోన్లలో ఫీడ్ చేసుకుని, పారిశుద్ధ్య సమస్యలపై వెంటనే పరిష్కారం పొందగలరని సూచించారు.కాన్ఫరెన్స్‌లో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, డీఈఈ పవణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత - మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక వీడియోల ప్రదర్శన



కర్నూలు ప్రతినిధి మార్చి 05: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళలు మరియు విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో మహిళా సాధికారత మరియు మహిళల భద్రతకు సంబంధించిన ప్రత్యేక వీడియోలను ప్రదర్శిస్తున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం పోలీసు అధికారులు ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలోని పాఠశాలలు,కళాశాలలో విద్యార్థినులకు మహిళల సాధికారత మహిళల పిల్లల భద్రతపై ప్రత్యేక వీడియోలు ప్రదర్శన చేశారు.మహిళల హక్కులు, భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థినులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అలాగే డయల్ 112, డయల్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెం. 1930 వంటి అత్యవసర సేవల గురించి కూడా అవగాహన కల్పించారు.మహిళల పై జరిగే వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు సూచనలు చేశారు.




# రోడ్డు ప్రమాదంలో గాయపడిన దంపతులను పరామర్శించిన డాక్టర్ ఆదిమూలపు సతీష్



కర్నూలు ప్రతినిధి మార్చి 05: కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని గూడూరు మండలం జుల్లెకల్ గ్రామానికి చెందిన కురువ కృష్ణ, లక్ష్మి దంపతులు రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారనే సమాచారం తెలుసుకున్న వెంటనే కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అక్కడికి చేరుకుని వారిని పరామర్శించారు.కోడుమూరు మండల పరిధిలోని వెంకటగిరి గ్రామానికి చెందిన శివరాముడు అనారోగ్యానికి గురై కర్నూలు ప్రైవేట్ ఆద్య హాస్పిటల్ చికిత్స పొందుతున్నారని సమాచార రావడంతో శివరాముడు పరామర్శించిన డాక్టర్ ఆదిమూలపు సతీష్ బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన, వారికి అవసరమైన మెరుగైన వైద్యసేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. చికిత్సలో ఎలాంటి లోటుపాట్లు ఉండకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన డాక్టర్ సతీష్, అందుబాటులో ఉన్న అన్ని వైద్యసదుపాయాలు ఉపయోగించి త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజలకు అవసరం వచ్చినప్పుడు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. డాక్టర్ సతీష్ పరామర్శతో బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# జడ్పీలో సీనియర్ సహాయకులుగా పదోన్నతులు పొందిన అధికారులు



కర్నూలు ప్రతినిధి మార్చి 05: కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము పరిధిలో జూనియర్ సహాయకులు/టైపిస్ట్ లుగా విధులు నిర్వహిస్తున్న ఈ దిగువ తెలిపిన వారికి సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేయడమైనది. సదరు ఉత్తర్వులను గురువారం ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్తు, కర్నూలు, వారి చేతుల మీదుగా పదోన్నతి పొందిన సీనియర్ సహాయకులకు ఉత్తర్వులను అందజేయడమైనదన్నారు.ఆ కార్యక్రమములో జి. నాసర రెడ్డి ,సి.ఇ.ఓ మరియు ఈ. వి.సుబ్బా రెడ్డి, డిప్యూటీ సి.ఇ.ఓ, జిల్లా ప్రజా పరిషత్తు, కర్నూలు పాల్గొన్నారు.డి ప్రభాకర్ టైపిస్ట్, ఎంపీపీ వెల్దుర్తిలో పనిచేస్తున్న ఎంపీపీ గోనెగండ్ల, ఎల్ లక్ష్మీ బాయ్, జూనియర్ అసిస్టెంట్ పి ఆర్ ఐ సబ్ డివిజన్ నంద్యాల నుంచి ఎంపీపీ దొర్నిపాడు,జై చెన్నయ్య,జూనియర్ అసిస్టెంట్ జడ్పీహెచ్ఎస్ దీబగుంట్ల నుంచి ఎంపీపీ బనగానపల్లె, వి లలిత జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ జడ్పీహెచ్ఎస్ రామళ్లకోట నుంచి ఎంపీపీ పాములపాడు ఆఫీస్ లకు సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులకు జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




కర్నూలు, మార్చి 05: ఈ నెల 16 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులు ఉదయం 9 గంటలకే సెంటర్లు చేరుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఎవరూ పరీక్షా కేంద్రం లోపలికి ఫోన్లు తీసుకురాకూడదన్నారు. ఎగ్జామినేషన్ సెంటర్ లలో పాత సామాన్లు లేకుండా గదులను శుభ్రంగా ఉంచాలని, విశాలంగా, మంచి గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు కింద కూర్చుని పరీక్షలు రాసే పరిస్థితి ఉండకూడదని, అన్ని సెంటర్ లలో బెంచీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఇఓ ను ఆదేశించారు. కింద కూర్చుని పరీక్షలు రాసే పరిస్థితి ఉండకూడదని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని కలెక్టర్ ఆదేశించారు. గదుల బయట హాల్ టికెట్ నంబర్లు స్పష్టంగా, పెద్ద అక్షరాలతో కనిపించేలా ప్రింట్ తీసి అతికించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు సిట్టింగ్ స్క్వాడ్స్ తనిఖీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు ఉండాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక?షన్ అమలు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వంద మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ షాప్ సెంటర్లు మూయించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. 34 పోలీస్ స్టేషన్ లను స్టోరేజ్ పాయింట్ లుగా గుర్తించడం జరిగిందని, పరీక్ష సమయం పూర్తి కాగానే ఆన్సర్ షీట్ లు పోస్టాఫీస్ కి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిఈఓ సుధాకర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో రెగ్యులర్ కింద 33,796, ప్రైవేట్ కింద 1975 విద్యార్థులు మొత్తం 35,771 మంది హాజరు కానున్నారన్నారు. 160 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 8 కేంద్రాలను సమస్యాత్మక పరీక్ష కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో డి ఎమ్ హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డి పి ఓ భాస్కర్, డిటిసి శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15 వ తేదీన ఫైనల్ పరీక్షకు 1,61,000 మంది అభ్యాసకులు హాజరయ్యేలా చూడాలి

## అందరూ ఉత్తీర్ణులు కావాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మార్చి 5: అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15 వ తేదీన నిర్వహించనున్న ఫైనల్ పరీక్షకు 1,61,000 మంది అభ్యాసకులు హాజరయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా అభ్యాసకులకు ఫైనల్ పరీక్షల నిర్వహణకు సంబంధించి తీసుకోవలసిన చర్యలపై వయోజన విద్య, డిఆర్డిఏ, మెప్మా, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మన జిల్లాలో 1,61,000 మంది అభ్యాసకులు, 16,000 మంది వాలంటీర్లను గుర్తించడం జరిగిందన్నారు. ఇటీవలే జరిగిన ప్రీ-ఫైనల్ పరీక్షకు 1,60,000 మంది (98.9%) హాజరయ్యారన్నారు. వీరిలో 1,53,000 మంది (94.9%) పాస్ అవ్వగా, 6,472 మందికి మెరుగుదల అవసరం అని తేలిందన్నారు. మార్చి 15న జరగబోయే ఫైనల్ పరీక్ష కోసం ప్రతి కేంద్రంలో సుమారు 200 నుండి 250 మంది పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాల భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు లేదా కమ్యూనిటీ హాళ్లను పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేయాలన్నారు. ఇన్విజిలేటర్లను నియమించడం, పరీక్ష ముగిసిన మరుసటి రోజే మార్కులను ఎంటర్ చేసేలా చూడాలన్నారు. రాబోయే 15 రోజుల పాటు పుస్తకంలోని 4 లేదా 5 మోడల్ పేపర్లను అభ్యాసకులతో పదే పదే ప్రాక్టీస్ చేయించాలన్నారు. దీనివల్ల వారు సులభంగా స్కోర్ చేయగలుగుతారన్నారు. ఫైనల్ పరీక్షకు అందరూ హాజరయ్యేలా మరియు ఉత్తీర్ణులయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో అంగన్‌వాడీ టీచర్లు కీలకమని, వారు ఆదివారం ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి పరీక్షను పర్యవేక్షించాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. పరీక్షల కోసం పాఠశాల భవనాలను సిద్ధం చేయాలని మరియు అవసరమైన చోట టీచర్లను డిప్యూటేషన్ చేయాలని కలెక్టర్ ఐజూా ను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం 9వ తేదీ ప్రశ్న పత్రాల ప్రింటింగ్ పూర్తి కావాలన్నారు.

10వ తేదీ ఇన్విజిలేటర్లకు ఓరియంటేషన్ శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ డిఆర్డిఏ పిడి, అడల్ట్ ఎడ్యుకేషన్ , మెప్మా అధికారులను ఆదేశించారు. 12 , 13 తేదీలలో మండలాలకు మెటీరియల్ పంపిణీ జరగాలన్నారు. 15వ తేదీ పరీక్ష ను నిర్వహించాలన్నారు. 16 వ తేదీ నుండి 20 వరకు వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ద్వారా ఫలితాల డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. 16 వ తేదీ నుండే డేటా ఎంట్రీ ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి పంచాయతీ కార్యదర్శులకు డ్యూటీ లు వేయాలని కలెక్టర్ డి పి ఓ ను ఆదేశించారు. వాల్యుయేషన్ పూర్తయిన తర్వాత, వెల్ఫేర్ అసిస్టెంట్లు మార్కులను 'అక్షర భారతం' యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన పాఠశాల భవనాలను సిద్ధం చేయాలని, అవసరమైతే ఎం.ఈ.ఓ లు, ఉపాధ్యాయులకు ఇన్విజిలేషన్, వాల్యుయేషన్ విధులను కేటాయించాలన్నారు.ఎంపిడిఓ లు, డిప్యూటీ ఎంపిడిఓ లు కూడా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి చంద్రశేఖర్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి విజయ, డిఈఓ సుధాకర్, డిపిఓ భాస్కర్, డి ఆర్ డి ఏ పిడి రమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు రెండు సెట్ల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి పి. రామకృష్ణా రెడ్డి

కర్నూలు ప్రతినిధి మార్చి 05: కర్నూలు నగరంలో గడపగడపకు సిపిఐ విరాళాల సేకరణలో భాగంగా రెండవ రోజు అయినా ఈరోజు మూడు దళాలుగా ఏర్పడి గడపగడపకు వెళ్లి విరాళాలు సేకరించడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి,నగర సహాయ కార్యదర్శులు సి.మహేష్ డి శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు నాగరాజు గిడ్డమ్మ అన్వర్ నల్లన్న భారతి కిట్టు బిసన్న కుమార్ ఈశ్వర్ ధనలక్ష్మి రభియా మాణిక్యం ప్రసాదు మరియు పార్టీ కార్యకర్తలు గడపగడపకు వెళ్లి విరాళాలు





సేకరించడం జరిగినది ప్రజల నుండి మంచి స్పందన ఉన్నదని ప్రజలు కూడా గడపగడపకు వెళ్ళిన సిపిఐనాయకులను అడగడం జరిగినది రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలకు రెండు సెంట్ల స్థలం ఇస్తామని సంవత్సరానికి మూడు సిలిండర్లు ఫ్రీగా ఇస్తామని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1800 వందల రూపాయలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇవి ఏవి కూడా పరిష్కరించడం లేదు మీరు ఎందుకు ప్రభుత్వాన్ని అడగడం లేదని సిపిఐ నాయకులు ప్రజలు అడగడం జరిగినది సిపిఐ నాయకులు వారితో మాట్లాడుతూ గత సంవత్సరం నుండి నగరంలో ఇంటి స్థలం లేని ప్రతి పేదోడికి రెండు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం పైన అనేక దపాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు కావున ఈనెల 24వ తేదీన పెద్ద ఎత్తున ఇంటి స్థలాల కోసం ధర్నా చేయబోతున్నాం మీరు కూడా కలిసి రావాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగినది రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చాలని రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ తిరుపతి లడ్డులో కల్తీ జరిగిందని రెండు సంవత్సరాల నుండి ఏ సమస్య లేదన్నట్టుగా కేవలం కల్తీ లడ్డు పైనే మాట్లాడుకుంటూ కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కల్తీ పాలు తాగిన చనిపోయిన వారి గురించి గానీ బాణసంచా పేలి చనిపోయిన వారి గురించి గానీ రైతుల సమస్యల గురించి గానీ వ్యవసాయ కార్మికుల సమస్యల గురించి గానీ మధ్యతరగతి ప్రజల సమస్యల గురించి గానీ మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటని కావున తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటాలకు సిద్ధం కావాలని పి రామక్రిష్ణ రెడ్డి ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

## డిపిఓ కార్యాలయంలో ఉత్సాహంగా ఆటల పోటీలు.




కర్నూలు ప్రతినిధి మార్చి 05: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు మహిళల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఉద్దేశంతో కర్నూలు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా పర్యవేక్షణలో గురువారం డిపిఓ కార్యాలయ సిబ్బందికి ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని (టగ్ ఆఫ్ వార్ షాట్ పుట్ త్రో బాల్/టెన్నికాయిట్ , మ్యూజికల్ చెయర్స్,వంటి ఆటలలో తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ పోటీలు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంపొందించడమే కాకుండా పరస్పర సహకారం మరియు స్నేహభావాన్ని పెంపొందించడానికి దోహదపడినట్లు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా గారు తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ మహిళల సాధికారతకు, వారి ఆరోగ్యం మరియు సంతోషానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు మరియు పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ఏవో విజయలక్ష్మి, డిపిఓ కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది, ఆర్ ఐ నారాయణ మరియు ఆర్ ఎస్ ఐ లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళకు ఉచిత కంటి ఆపరేషన్

## పేద కుటుంబానికి అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్



కర్నూలు ప్రతినిధి మార్చి 05: కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు మండలం పరిధిలోని చమ చనుగొండ్ల గ్రామంకు చెందిన మహిళలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయించాలని ఎంపీపీ మండల అధ్యక్షురాలు సునీతమ్మ, కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ని కోరారు.విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన డాక్టర్ సతీష్ బాధిత మహిళకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, స్వయంగా దగ్గరుండి కంటి ఆపరేషన్ జరిపించారు. పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని, అవసరమైన వారికి మెరుగైన వైద్యసేవలు అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తనకు కంటి చూపు ప్రసాదించిన డాక్టర్ ఆదిమూలపు సతీష్ చల్లగా ఉండాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేలా దేవుడు శక్తి అనుగ్రహించాలని బాధిత కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. డాక్టర్ సతీష్ సహకారానికి మహిళ కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మార్చి 8 వ తేదీన జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మార్చి 5: మార్చి 8 వ తేదీన జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో మహిళా దినోత్సవ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశ్రామిక వేత్తలు, వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళలకు ప్రశంసా పత్రాలు అందచేసి సన్మానించాలన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖలకు లబ్ధిదారులైన మహిళలకు యూనిట్ల ఏర్పాటు, రుణాల మంజూరుకు సంబంధించి మెగా చెక్ అందచేయాలన్నారు. లక్ష మంది లక్షాధికారుల్లో భాగంగా జిల్లాలో 3 వేల మంది మహిళా వ్యాపార వేత్తలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్చి 8 వ తేదీన ఆదోని లో వన్ స్టాప్ సెంటర్ ను ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభం చేస్తారని తెలిపారు. అలాగే నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద ఎమ్మిగనూరు లో సెర్ప్ కింద మంజూరైన చేనేత క్లస్టర్ ను ముఖ్యమంత్రి వర్చువల్ విధానం లో ప్రారంభిస్తారన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, జిల్లాలో మహిళా దినోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో డిఆర్డిఏ పిడి రమణారెడ్డి మెప్మా పిడి శ్రీనివాసులు ఐసిడిఎస్ పిడి విజయ, ఇండస్ట్రీస్ జిఎం అశోక్ కుమార్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసీదేవి పాల్గొన్నారు.

## వాట్సప్‌చాట్ ఆధారంగా విడాకులు మంజూరు చేయలేం



ముంబయి : జీవితభాగస్వామికి ఖండించే అవకాశం కూడా లేకుండా కేవలం వాట్సప్‌చాట్‌ల్లో క్రూరత్వం ఆధారంగా విడాకులు మంజూరు చేయలేమని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. కుటుంబ కోర్టు ఉత్తర్వును సవాలు చేస్తూ, హైకోర్టును ఆశ్రయించిన మహిళ పిటిషన్‌పై ధర్మాసనం పైవిధంగా స్పందించింది. తన వాదనను వినిపించేందుకు లేదా వ్యతిరేకించేందుకు తనకు అవకాశం ఇవ్వలేదని ఆ మహిళ పిటిషన్‌లో పేర్కొంది. భర్త సమర్పించిన సాక్ష్యాలను (వాట్సప్ చాట్‌లను) తోసిపుచ్చడానికి భార్యకు అవకాశం ఇవ్వడంలో కుటుంబకోర్టు విఫలమైందని జస్టిస్ భారతి దాంగ్రే, జస్టిస్ మంజుషా దేశ్ పాండేలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. కేవలం వాట్సప్ చాట్ మీద ఆధారపడి, విడాకులను మంజూరు చేయలేమని నాసిక్ జిల్లా కుటుంబ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను గతవారం ధర్మాసనం కొట్టివేసిన సంగతి తెలిసిందే. భార్య వాదనలు వినిపించడానికి, సాక్ష్యాలను సమర్పించడానికి అవకాశం కల్పించడానికి ఈ కేసును తిరిగి కుటుంబ కోర్టుకు అప్పగించాలని ధర్మాసనం ఆదేశించింది. మధ్యవర్తిత్వం ద్వారా కేసును పరిష్కరించేందుకు గత అవకాశాలను కూడా పరిశీలించాలని ధర్మాసనం పేర్కొంది. విడాకులు కోరుతూ మహిళ భర్త తమ వాట్సప్ చాట్‌ను కుటుంబ కోర్టుకు సమర్పించారు. మహిళ తమ నివాసాన్ని నాసిక్ నుండి పూణెకు మార్చాలని, విడిగా ఉండాలని డిమాండ్ చేసిందని పేర్కొన్నారు. ఆమె తన అత్తగారు మరియు వదినపై అవమానకరమైన వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. ఆ మహిళ తన వాట్సప్ చాట్‌లో భర్తపై ఒత్తిడి తీసుకువచ్చిందని, భావోద్వేగంతో బ్లాక్‌మెయిల్ చేసిందని, అసభ్యకరమైన భాషను వినియోగించిందని .. దీంతో భర్తపై క్రూరత్వం చూపినందున అతను విడాకులకు అర్హుడని కుటుంబ కోర్టు తీర్పునిచ్చింది.

## క్రియాశీల రాజకీయాల్లోకి నితీష్ కుమారుడు



పాట్నా : బీహార్ సీఎం నితీష్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ త్వరలో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించే అవకాశముందని పార్టీ సీనియర్ నేత, మంత్రి శ్రావణ్ కుమార్ తెలిపారు. "హోలీ సందర్భంగా నిశాంత్ త్వరలో రాజకీయాల్లోకి రానున్నారు" అని ఆయన మీడియాకు చెప్పారు. అధికార ఎన్డీఏ మిత్రపక్షమైన జనతాదళ్ (యునైటెడ్) నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 9న ముగియనుంది. వీరిలో రాజ్యసభ ఉపాధ్యక్షుడిగా కూడా ఉన్న హరివంశ్ నారాయణ్ సింగ్, కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ ఉన్నారు. మార్చి 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు మార్చి 5 నామినేషన్ల గడువు నేపథ్యంలో మంత్రి శ్రావణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీహార్ నుంచి మొత్తం 16 రాజ్యసభ స్థానాల్లో ఐదు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. వీటిలో జేడీయూ నుంచి ఇద్దరు, మిత్రపక్షం రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) చీఫ్ ఉపేంద్ర కుష్వాహా ఒకరు, ప్రతిపక్ష రాష్ట్రీయ జనతా దళ్ నుంచి ప్రేమ్ చంద్ గుప్తా, అమరేంద్ర ధరి సింగ్ పదవీకాలం ముగుస్తోంది. 243 సభ్యుల అసెంబ్లీలో 202 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ఎన్డీఏ సులభంగా నాలుగు స్థానాలు గెలుచుకునే స్థితిలో ఉంది. ఐదో స్థానంపై ఎన్డీఏ, మహాఘటబంధన్ మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. జేడీయూ నుంచి నిశాంత్ కుమార్ పేరుతో పాటు రామ్ నాథ్ ఠాకూర్ పేరు కూడా చర్చల్లో ఉంది. అయితే హరివంశ్ నారాయణ్ సింగ్‌కు ఈసారి అవకాశం దక్కకపోవచ్చని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



పశ్చిమాసియా : పశ్చిమాసియాలో బాంబుల వర్షం కురుస్తోంది. మరోవైపు ప్రపంచ ఇంధన సరఫరాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిని ఏ నౌక దాటాలని చూసినా నిప్పుపెడతామని ఇరాన్ చేసిన హెచ్చరికలతో చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ అంతర్జాతీయ పరిణామాలు రానున్న రోజుల్లో దేశీయంగా ఎలాంటి ప్రభావం చూపుతాయో తెలియని అనిశ్చితి మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీస్తోంది. దీంతో బుధవారం దేశీయ మార్కెట్లు భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 1,700 పాయింట్ల మేర క్షీణించింది. నిఫ్టీ 24,400 దిగువన కదలాడుతోంది. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 1,670 పాయింట్ల మేర పతనమై 78,565 వద్ద ఉంది. నిఫ్టీ 513 పాయింట్లు కోల్పోయి 24,351 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సూచీలో ఇన్ఫోసిస్, కోల్ ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ఉండగా.. లార్సెన్, టాటా స్టీల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు కూడా భారీ నష్టాల్లో ఉన్నాయి. మంగళవారం అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగియగా.. నేటి ట్రేడింగ్‌లో ఆసియా మార్కెట్లు కూడా అదే బాటలో ఉన్నాయి. దక్షిణ కొరియా కొస్పి 12 శాతం మేర పడిపోయింది. దాంతో ట్రేడింగ్‌ను నిలిపివేయాల్సిన పరిస్థితి తలెత్తింది. కాగా.. భారత్ చమురు అవసరాల్లో 85 శాతం దిగుమతుల వల్లే తీరుతున్నాయి. ఇప్పటికే పశ్చిమాసియాలో ఘర్షణలు మొదలై ఐదు రోజులు అవుతుండగా.. ఇంకా ఎన్ని రోజులు కొనసాగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. యుద్ధం తీవ్రమవుతుండటంతో ముడిచమురు ధరలు పెరుగుతున్నాయి. ఇవన్నీ మదుపర్లను అనిశ్చితిలోకి నెట్టేస్తున్నాయి. భారత్‌లో ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధిపై ఈ ప్రభావం గురించి ఆందోళనలు నెలకొన్నాయి. యుద్ధం ముదురుతూ ఉంటే.. వాణిజ్యలోటు పెరుగుతుందని, రూపాయి బలహీనపడుతుందని, కార్పొరేట్ ఆదాయాలపై ఒత్తిడి ఉంటుందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్స్ స్ట్రాటజిస్ట్ వీకే విజయ్ కుమార్ అంచనా వేశారు. ట్రేడింగ్ ప్రారంభంలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీలో లార్సెన్ అండ్ టర్బో స్టాక్ 7 శాతం మేర కుంగింది. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ 3.5 శాతం క్షీణించింది. వార్ ఎఫెక్ట్‌తో అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి క్షీణించి, జీవనకాల కనిష్ఠాలకు పడిపోయింది. నేటి సెషన్‌లో 69 పైసలు కోల్పోయి, ఏకంగా 92.18 మార్క్‌ను తాకింది.

## ఉపాధి పథకాన్ని రద్దు చేసే కుట్ర బిజెపి చేస్తుంది



చీరాల (బాపట్ల) : పేదలకు అనుకూలంగా ఉపాధిపరంగా ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేస్తుంది అని రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి విమర్శించారు. బుధవారం ఇంకొల్లు సినిమా హాల్ సెంటర్ లో ఉపాధి హామీ పథకం గురించి నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సభలో పాల్గొన్న ఉపాధి హామీ కూలీలు పలువురితో ముందుగా వారి అభిప్రాయాలన్ని బహిరంగంగా తెలిపారు. సభలో వారు చెప్పిన సమస్యలు విన్న అనంతరం షర్మిలా మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ .... కాంగ్రెస్ హయాంలో పేదల కోసం ఉపాధి కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్ర కొనసాగిస్తుందని విమర్శించారు. అందులో భాగంగా ముందుగా మహాత్ముని పేరు తొలగించి విబి జి రాంజీ ఉపాధి హామీ పథకం అని నామకరణం చేశారన్నారు. తదుపరి ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టే విధంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పొడిగించామన్నారు. గతంలో వందరోజులకే పని కల్పించిన ఈ పథకాన్ని పేరుకు 125 రోజులు పని దినాలు కల్పించాము అని చెబుతున్నప్పటికీ అందులో చిత్తశుద్ధి లేదన్నారు. గతంలో గ్రామంలో పేద ప్రజలే తమకు పనిలేదని ఉపాధి కోసం గ్రామంలో పెద్దలను అధికారులను సంప్రదిస్తే వారికి ఉపాధి చూపించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించేవారన్నారు. అయితే ప్రస్తుత నూతన విధానంతో అందుకు అవకాశం లేదన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఎంతో మంచి గొప్ప పథకాన్ని తొలగించే ప్రయత్నం బిజెపి చేస్తుందని అన్నారు. పథకాన్ని గుండు సున్నా చుట్టేలా చేస్తుందన్నారు. ఇది బిజెపికి డబ్బులు వచ్చే పథకం కాదని అందువలన తొలగించారని అన్నారు.

# భారీ జీతంతో సమ్మతృప్తే!

### ఐటీ జాబ్ మార్కెట్లో భిన్నమైన పరిస్థితి ఆసక్తి కలిగిస్తున్న 'బ్లైండ్'యాప్ నివేదిక




భారీ జీతం అందుకోవాలి. వృత్తిపరంగా ఎదగాలి. ప్రపంచస్థాయిలో గుర్తింపు రావాలి. ఇదీ ఓ సగటు భారతీయ టెకీ మనసులో మాట. ఇందుకోసం అంతర్జాతీయ దిగ్గజ టెక్ కంపెనీల్లో పనిచేయాలని ఆకాంక్షిస్తుంటారు. అయితే అధిక వేతనం ఎల్లప్పుడూ పని ప్రదేశంలో సంతృప్తిని, వృత్తిపరమైన ఎదుగుదలను అందించలేదని ఒక నివేదిక వెల్లడించింది. ప్రధాన సంస్థలలో పని వాతావరణాన్ని అంచనా వేయడానికి 40,686 మంది ఉద్యోగుల రేటింగ్స్, జీతాల డేటాను విశ్లేషించిన అమెరికాకు చెందిన ప్రొఫెషనల్ కమ్యూనిటీ యాప్ 'బ్లైండ్'ఓ నివేదికను రూపొందించింది. పని ప్రదేశంలో సంతృప్తి, వృత్తిపరమైన ఎదుగుదల అవకాశాలు, మేనేజ్‌మెంట్ పనితీరును విశ్లేంచింది. మన దేశంలో టెకీలు కోరుకుంటున్న ప్రధాన కంపెనీల జాబితా ఒకటైతే.. భారత్‌లో పనిచేయడానికి ఉత్తమ సంస్థలుగా పేరొందిన సంస్థల జాబితా వేర్వేరుగా ఉండటం ఆసక్తికరం.

#### భారీ వేతనం ఉంటే..

పోటీతత్వంతో కూడిన నేటి ఉద్యోగ మార్కెట్‌లో సరైన పని ప్రదేశాన్ని ఎంచుకోవడం మునుపటి కంటే ఇప్పుడు చాలా కీలకంగా మారింది. చాలామంది నిపుణులు కేవలం జీతంపైనే కాకుండా వృత్తిపరమైన ఎదుగుదల, పని సంస్కృతి, దీర్ఘకాలిక స్థిరత్వంపై కూడా దృష్టి సారిస్తున్నారు. పని--జీవిత సమతుల్యత ఉద్యోగుల సంతోషాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందని తేలింది. కెరీర్‌ను మార్చుకోవాలనుకునే నిపుణులకు జీతం ఇప్పటికీ ప్రధాన ఆకర్షణగా ఉంది. అంటే భారీ వేతనం ఉంటే కెరీర్ మారేందుకు సిద్ధం అన్నమాట.

#### టాప్--15లో లేవు..

భారత్‌లో టెకీలు, జాబ్ మార్కెట్లోకి అడుగుపెట్టేవారు అత్యధికంగా కోరుకునే సంస్థల జాబితాను బ్లైండ్ రూపొందించింది. ఇందులో అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, అట్లాసియన్, ఫ్లిప్‌కార్ట్, జీటా, ఇన్‌మోబి, టెకియన్ కార్ప్, ఊబర్, వాల్‌మార్ట్, సేల్స్‌ఫోర్స్, ఎడోబ్, మెటా, ఒరాకిల్, షేర్‌చాట్ ముందు వరుసలో ఉన్నాయి. బ్లైండ్ బెస్ట్ వర్క్‌ప్లేసెస్ జాబితాలో అత్యుత్తమ రేటింగ్ పొందిన టాప్--10 కంపెనీల్లో ఎన్విడియా, గూగుల్, యాపిల్, అకామాయ్ టెక్నాలజీస్, వీఎమ్‌వేర్, ఎడోబ్, టార్గెట్, క్రెడ్, నోకియా, థాట్‌వర్క్స్ ఉన్నాయి. గూగుల్, ఎడోబ్ మాత్రమే ఈ రెండు జాబితాల్లోనూ నిలిచాయి. అమెజాన్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి భారీ వేతనాలు ఇచ్చే కంపెనీలు టాప్--15 బెస్ట్ వర్క్‌ప్లేసెస్‌లో చోటు సంపాదించుకోలేకపోయాయి. ఎన్విడియా, యాపిల్, అకామాయ్ టెక్నాలజీస్ వంటి అత్యుత్తమ రేటింగ్ పొందిన సంస్థలకు అత్యధికంగా కోరుకునే కంపెనీల జాబితాలో స్థానం దక్కలేదు.

#### ఉద్యోగుల సెంటిమెంట్..

అధిక జీతాలు ఎల్లప్పుడూ ఉద్యోగ సంతృప్తితో సంబంధం కలిగి ఉండవని ఈ అధ్యయనం ద్వారా వెల్లడైంది. అత్యధిక జీతాలు ఇచ్చే కంపెనీలలో మూడో వంతు కంటే తక్కువ మాత్రమే అత్యుత్తమ రేటింగ్ పొందిన పని ప్రదేశాల జాబితాలో ఉన్నాయి. ఆర్థిక ప్రోత్సాహకాలు ప్రతిభను ఆకర్షించినప్పటికీ ఉద్యోగులను నిలుపుకోవడంలో, వారిని ఉత్సాహపరచడంలో పని సంస్కృతి, నాయకత్వం కీలక పాత్ర పోషిస్తాయని నిరూపితమైంది. ఉద్యోగుల సంతృప్తి అనేది కేవలం జీతంపై మాత్రమే కాకుండా ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది. ఉద్యోగి ఏదేని కంపెనీలో దీర్ఘకాలం కొనసాగాలంటే నాయకత్వ నాణ్యత, వృత్తిపరమైన అభివృద్ధి, పని సంస్కృతి ఇప్పటికీ కీలకమైనవి. ఆర్థిక ప్రోత్సాహకాలతోపాటు సహాయక వాతావరణాన్ని సమతుల్యం చేసే సంస్థలు మాత్రమే నైపుణ్యం కలిగిన నిపుణులను నిలుపుకోగలవు, బలమైన ఖ్యాతిని నిర్మించుకోగలవని తెలిపింది.

#### ఏడాదిలో భారత్‌లోని నిపుణులు వెతికిన కంపెనీలు, పదాలు...

అత్యధికంగా వెతికిన కంపెనీల పేర్లు: మైక్రోసాఫ్ట్, గూగుల్, ఊబర్, అమెజాన్, సేల్స్‌ఫోర్స్, మెటా, అట్లాసియన్, యాపిల్, క్వాల్‌కామ్, ఈబే. తరచూ సెర్చ్ చేసిన పదాలు: లేఆఫ్, ఆఫర్, హెచ్--1బీ, మెటా ఇండియా, గూగుల్ ఇండియా, మెటా లండన్.

# రంగుల పండుగ... హోలీ



ప్రకృతి వర్ణభరితంగా ఉంటుంది. వసంతాగమన వేళ చెట్టు చేమలు హరితహాసాలు చిందిస్తాయి. చెట్లకు, మొక్కలకు పూచే పువ్వులు రకరకాల రంగులతో కనువిందు కలిగిస్తాయి. నేల మీద మట్టిలోనూ రకరకాల వన్నెలు కనిపిస్తాయి. ప్రతిరోజూ పొద్దుపొడుపు నుంచి పొద్దుగూకే లోపు నీలాకాశం కూడా వన్నెలు మారుతూ ఉంటుంది. నింగిలో ఎగిరే పక్షులు, నేల మీద సంచరించే జీవులు నానా రంగుల్లో ఉంటాయి. వర్షర్తువులో ఆకాశంలో మెరిసే ఇంద్రచాపం సప్తవర్ణాలతో అలరిస్తుంది. దేశదేశాల్లోని మనుషుల్లోనూ వర్ణవైవిధ్యం కనిపిస్తుంది. జీవవైవిధ్యమే కాదు, అందులోని వర్ణవైవిధ్యమూ ప్రకృతి సహజ లక్షణం. నేలకూ నింగికీ నడుమ కనిపించే వన్నెచిన్నెలే ప్రకృతి చిత్రాలు. ఒకవేళ రంగులే లేకుంటే, ప్రకృతి ఎంత నిస్సారంగా ఉండేది! ఒకవేళ అన్నీ ఏకవర్ణంలోనే ఉంటే, ప్రకృతి ఎంత నిర్లిప్తంగా ఉండేది! వర్ణహీనత అయినా, ఏకవర్ణ పరివ్యాప్తి అయినా ప్రకృతికి స్వభావ విరుద్ధాలు. వర్ణవైవిధ్యాన్ని పండుగ చేసుకోవడానికి వసంతోత్సవం లాంటి వేడుకలు మొదలయ్యాయి. ఒకరి మీద మరొకరు రంగులు చల్లుకోవడం ఒక సామూహిక వినోదమే కాదు, వైవిధ్యానికి ఆమోదం కూడా! రుతువులు మారినప్పుడల్లా ప్రకృతి తన వర్ణాలను మార్చుకుంటుంది. ప్రకృతి తన భావోద్వేగాలను వర్ణలిపిలో వ్యక్తం చేస్తుంది. 'రంగులు కూడా స్వభావాల మాదిరి గానే భావోద్వేగాలను అనుసరిస్తాయి' అన్నాడు ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో. రంగుల మర్మం చిత్రకారులకెరుక, కవులకెరుక! 'కాలమనియెడు చిత్రకారుండు గీచినవి / ఆరు ఋతువుల శబల చిత్రాల వృత్త / నర్తనమ్మిది ఋతువైభవ శ్రేణి దీప్త / లలర చక్రమాగక నిరతము తిరుగుచుండు' అన్నారు సాంధ్యశ్రీ. వైవిధ్యం ప్రకృతి స్వభావం. వైవిధ్యం ప్రజాస్వామిక లక్షణం. 'వైవిధ్యంతోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. నిరంకుశత్వం వైవిధ్యాన్ని వ్యతిరేకిస్తుంది' అని అమెరికన్ దౌత్యవేత్త సామ్ బ్రౌన్‌బ్యాక్ అన్నారు. ప్రకృతిలో మనుషులూ భాగమే! ప్రకృతిలోని వైవిధ్యమంతా మనుషుల్లోనూ ఉంటుంది. అందుకే ప్రపంచంలో లెక్కకు మిక్కిలి భాషలు ఉన్నాయి; రకరకాల సంస్కృతులు ఉన్నాయి; మనుషులు సృష్టించిన కళలలో అనేకానేక శైలీభేదాలు ఉన్నాయి. వైవిధ్యమే లేకుంటే, మానవ సృజనకు ఆస్కారమెక్కడ? వైవిధ్యమే లేకుంటే మన జీవితాలు ఎంత నిస్సారంగా మారిపోతాయో ఊహించు కోగలమా? అనాదిగా మానవాళి వైవిధ్యాన్ని ఆమోదిస్తూనే ఉంది. అందుకు నిదర్శనమే హోలీ వంటి వసంతోత్సవాలు. హోలీ పండుగ గురించిన పురాణగాథలు ఎలా ఉన్నా, ఇది వైవిధ్యాన్ని వేడుక చేసుకునే రంగుల పండుగ. హోలీ వంటి పండుగలు ఇతర దేశాల్లోనూ ఉన్నాయి. గ్రీస్ దేశంలో జరుపుకొనే 'ఫ్లోర్ వార్' తీరు దాదాపు హోలీ మాదిరిగానే ఉంటుంది. ఈ వేడుకలో జనాలంతా వీథుల్లోకి చేరి, రంగులు కలిపిన పిండిని ఒకరిపై ఒకరు చల్లుకుంటారు. ఇరాన్‌లో జరుపుకొనే 'చహార్‌శంబే సూరీ' పండుగలో కూడా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటారు. గ్రీస్, ఇరాన్ దేశాల్లో కూడా ఈ రంగుల పండుగలను వసంతారంభంలోనే జరుపుకొంటారు. ప్రకృతిలోనే వైవిధ్యం ఉన్నప్పుడు మనుషుల్లోని వైవిధ్యాన్ని ఆమోదించడానికి శషభిషలు పడటంలో అర్థంలేదు. అయినా, కొందరికి వైవిధ్యం నచ్చదు. ప్రపంచమంతా తమ తీరులోనే ఉండాలనే మంకుపట్టు వారిది. ఇలాంటి మొండిశిఖండులకు దేశాధి కారం చేతికొస్తే, ప్రజలకు నిత్యనరకం తప్పదు. ఉదాహరణకు ఉత్తర కొరియానే తీసు కుందాం. కిమ్ జాంగ్ ఉన్ పాలనలో అక్కడ నెత్తిమీద జుట్టు కత్తిరించుకునే తీరుకూ పరిమితులు ఉన్నాయి. ప్రభుత్వామోదానికి భిన్నమైన తీరులో నెత్తిమీద జుట్టు పెంచుకుంటే, అక్కడ అంతే సంగతులు! వైవిధ్య వ్యతిరేక ధోరణులు ఇప్పుడు ప్రపంచ మంతటా ప్రబలుతున్నాయి. ఆహార, ఆచార, ఆలోచనా వైవిధ్యాలను విభేదాలుగా పరిగణించి, అసహనానికి ఆజ్యంపోసే శక్తులు కల్లోలాలను రెచ్చగొడుతున్నాయి. జీవ వైవిధ్యాన్నే కాదు, మానవాళిలోని సమస్త వైవిధ్యాలను కాపాడుకుంటేనే అది అసలైన వసంతోత్సవం కాగలదు; అదే అసలైన రంగుల పండుగ కాగలదు.

# పశ్చిమాసియా మంటలు!



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూల బాధ్యతారహిత చర్యతో ఒక్కసారిగా పశ్చిమాసియా నిప్పులకొలిమైంది. శనివారం ఉదయం ఒక పథకం ప్రకారం ఇజ్రాయెల్, అమెరికా సైనిక బలగాలు ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక నగరాలు, పట్టణాలపై బాంబులతో, క్షిపణులతో విరుచుకుపడి ఆరంభంలోనే ఇరాన్ మత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీతోపాటు ఆయనతో చర్చిస్తున్న కీలకమంత్రులు, రక్షణరంగ బాధ్యులతో సహా దాదాపు 30 మందిని హత మార్చాయి. పర్యవసానంగా యుద్ధం ఆరంభమైన మూడో రోజుకే ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియా దేశాలన్నీ భగ్గున మండుతున్నాయి. అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా సాగుతున్న ఈ దాడులతో కోట్లాదిమంది ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టు కుని ఉన్నారు. మంగళవారం విమాన రాకపోకలు మొదలెడతామని దుబాయ్ అంటు న్నది. సాధ్యాసాధ్యాలపై సంశయాలున్నాయి. సాధారణంగా యుద్ధం తొలి దశలో దేశాధినేతలు, ఇతర కీలక బాధ్యుల జోలికి పోరు. చర్చలకు రప్పించటం, రాజీ తప్ప మరే మార్గమూ లేదన్న అభిప్రాయం కలిగించడం దీని వెనకుండే వ్యూహం. కానీ ట్రంప్, నెతన్యాహూల దుందుడుకుతనం ఆ అవ కాశానికి శాశ్వతంగా తలుపులు మూసింది. అందుకే యుద్ధం ఎడతెగకుండా సాగుతుందన్న అభిప్రాయం బలపడుతోంది. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడ్డ ఎప్‌స్టీన్‌తో ఉన్న నీతిబాహ్య సంబంధాలు బట్టబయలు కావటం, స్వీయ తప్పిదాలతో అమెరికా ఆర్థిక వ్యవస్థ దివాలా స్థితికి చేరుకుని సాధారణ ప్రజానీకం దుర్భరమైన స్థితిలో బతుకీడ్వటంవంటి పరిణామాల నేపథ్యంలో వచ్చే నవంబర్ మధ్యంతర ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసి ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగించారు. అటు పీకల్లోతు అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయి పదవీభ్రష్టత్వం, జైలు తప్పవని బెంగటిల్లుతున్న నెతన్యాహూ సరిజోడీ అయ్యారు. ఇద్దరికిద్దరూ ప్రపంచాన్ని ప్రమాదపుటంచుల్లోకి నెట్టారు. అంతక్రితం మాటెలా ఉన్నా పశ్చిమాసియాకు సంబంధించి అమెరికా మూడున్నర దశాబ్దాలుగా కట్టుకథలతో కాలక్షేపం చేస్తోంది. అకారణంగా దాడులకు దిగుతూ, జనహననానికి పాల్పడుతూ తప్పుడు సాకులు వెదుకుతోంది. మొదట ఇరాక్--కువైట్‌ల మధ్య చిచ్చురగిల్చి, ఆ తర్వాత ఇరాక్‌ను అదుపు చేయడానికంటూ 1990--91లో 'ఆపరేషన్ డిజర్ట్ స్టార్మ్' పేరిట అమెరికా విరుచుకుపడింది. కనీసం అప్పుడు భద్రతా మండలి అనుమతి తీసుకుంది. 35 దేశాలను తోడుతెచ్చుకుంది. అసత్యాలే చెప్పినా దేశ ప్రజలనుద్దేశించి సీనియర్ బుష్ నాలుగు దఫాలు ప్రసంగించారు. కానీ చివరకు అదంతా అమెరికా మాయోపాయం వల్లే జరిగిందని ఆలస్యంగా గ్రహించిన చాలా దేశాలు సీనియర్ బుష్ కుమారుడు జార్జి డబ్ల్యూ బుష్ ఆధ్వర్యంలో సాగిన 2003 నాటి 'ఆపరేషన్ ఇరాకీ ఫ్రీడమ్' యుద్ధానికి మొహం చాటేశాయి. 'జీవ రసాయన ఆయుధాల' సాకుతో జరిపిన ఆ యుద్ధానికి బ్రిటన్, పోలెండ్, ఆస్ట్రేలియాలు మాత్రమే సహకరించాయి. భద్రతామండలి ఆమోదం దక్కలేదు. 2015 నాటికి 'జీవ రసాయన ఆయుధాలు' కూడా బూటకమని తేలింది. అందుకే కావొచ్చు... ట్రంప్ భద్రతామండలి సంగతలా ఉంచి, కనీసం చట్ట ప్రకారం అమెరికా ప్రతినిధుల సభ అనుమతి సైతం తీసుకోకుండా ఇప్పుడు చిచ్చు రగిల్చారు. ప్రపంచంలో జరిగే ఏ యుద్ధంలోనూ తలదూర్చబోనని హామీ ఇచ్చి ట్రంప్ గద్దెనెక్కారు. తీరా అందుకు విరుద్ధమైన పోకడలుపోతున్నారు. వాస్తవానికి అమెరికా--ఇరాన్‌లు ఒప్పందానికి చేరువలోవున్నాయని మధ్యవర్తి ఒమన్ ప్రకటించింది. కానీ 24 గంటలు గడవకుండానే ఏకపక్షంగా ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగబడ్డారు. ఇరాన్‌తో స్నేహం నటిస్తూనే సౌదీ ద్రోహం చేసిందనీ, ఖమేనీపై దాడి వెనక దాని పాత్ర ఉన్నదనీ మీడియా కథనం. తమ సైనిక స్థావరాలుంటే ఇరుగుపొరుగు కన్నెత్తి చూడరని చెబుతూ 80వ దశకం నుంచి గల్ఫ్ దేశాలన్నిటా అమెరికా వాటిని నెలకొల్పింది. ఇరాన్ ప్రతీకార దాడులు అదంతా భ్రమగా తేల్చాయి. ఇప్పుడు హోర్మూజ్ జలసంధి మూతబడింది. ట్రంప్-- నెతన్యాహూ ద్వయం కదిలించిన ఈ తేనెతుట్టె ఇంకెన్ని పరిణామాలకు దారి తీస్తుందో,ఎంత జన నష్టానికీ, విధ్వంసానికీ కారణమవుతుందో చూడాల్సి ఉంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620